CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక
శనివారం | తెలంగాణ
30 నవంబర్ 2024
cknews@gmail.com
GENERAL NEWS
Follow: @cknews

# ఎరువుల దుకాణం పేరుతో వడ్డీ వ్యాపారాల దందా.?

- మొదటి పేజి తరువాయి
దేశ రైతాంగాన్ని ఇతర దేశ ఎరువుల కంపెనీలకు తనకా పెడుతున్న వ్యాపారస్తులు... రైతుల విషయంలో జరుగుతున్నటువంటి ఘటనలన్నీ కూడా జగమెరిగిన సత్యమైనప్పటికీ, అక్రమ వ్యాపారస్తులకు ప్రభుత్వ అధికారులు కొమ్ము కాయడం పై .? నడు ఎరువుల విజిలెన్స్ తాత్కాలిక తనిఖీల పనితీరుపై నేడు కాంగ్రెస్ ప్రభుత్వ విజ్ఞతకే ప్రజలు వదిలేయాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి... వెంకటాపురం మండలంలోని పాలెం ప్రాజెక్ట్ మెయిన్ కెనాల్ నుంచి వ్యవసాయ భూముల్లోకి పిల్ల కాలవలను ప్రభుత్వం అందించగలిగితే' వెంకటాపురం - వాజేడు మండలాలలో ఎన్నో ఏళ్లుగా బీడు భూములుగా పిలవబడుతున్నటువంటి భూముల సంఖ్య సాగు భూమిగా సంఖ్యలో పెరిగే అవకాశం ఉన్నప్పటికీ, కనీసం పాలెం ప్రాజెక్ట్ లోని నీరును లీక్ కాకుండా ఆపలేని విధంగా పరిస్థితులు ఏర్పడ్డాయి... పాలెం ప్రాజెక్ట్ పనితీరును గమనించేందుకు గత బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యేలు, మంత్రులు, ప్రాజెక్టును వీక్షించినప్పటికీ ఫలితం మాత్రం శూన్యం, పోనీ ఒక్క ఓటుతో మీ బ్రతుకుని చక్క పెట్టుకోండి అని ఆనాడు శ్రీశ్రీలు వెల్లడించిన వాగ్దానాలను గైకొనిన నేటి ఓటర్లు ఓటు అనే ఆయుధంతో ప్రభుత్వాన్ని తలకిందులుగా చేయగలిగారి కానీ, వారి తలరాతను మాత్రం చక్కబెట్టుకోలేకపోయారు.. సాగునీరు కోసం రైతుల పంట పట్ల దళారులు నిర్ధారిస్తున్న ధరలు పట్ల మండల మరియు జిల్లా ఉన్నఅధికారులకు ఫిర్యాదు రూపంలో చేతికిచ్చిన, రోడ్డెక్కి ధర్నా చేసిన, రైతులకు మాత్రం మరల పాతపాటే మొదలైంది, నూతనంగా అధికారాన్ని అధిష్టించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా గత నాయకుల కాలిబాటే పట్టారు..

తెలంగాణ బీడు భూములను సాగుభూములుగా వికసింప చేసే విధంగా, నిపుణులు, మేధావులు, ప్రాజెక్టుల పేరుతో తెలంగాణ పచ్చదనాన్ని రూపకల్పనగా ఇంజనీర్స్ కాగిత రూపంలో అధికారులకు అందించినప్పటికీ, కనీసం అరబస్త వరి పైరును తడిపేందుకు సైతం పాలెం ప్రాజెక్ట్ నీరు అందుబాటులో లేకపాయే" ఎన్నో వందల కోట్లు ఖర్చుపెట్టి కట్టినటువంటి పాలెం ప్రాజెక్టు నీరు కాస్త.! రాజకీయ నాయకులు గొప్పలు చెప్పుకోవడానికి తగ్గట్టుగా, తొలకరి వర్షాలకె జన సందర్శన జలకళ చేసుకొని పాలెం ప్రాజెక్టు మెయిన్ కెనాల్ నుంచి వృధాగా గోదావరి తల్లి గొంతు మీదుగా



ఉపయోగం లేని సముద్రపు ఉప్పునీరులో మమేకమైపోతుంది.. ఏళ్లు గడుస్తున్నా పాలెం ప్రాజెక్ట్ కెనాల్ మరమ్మత్తులు ఇప్పటిదాకా నిర్మించకపోవడంపై తెలంగాణరాష్ట్ర ప్రభుత్వ అధికారుల అసమర్ధతకు నిలువెత్తు నిదర్శనంగా మారిన పరిస్థితి ములుగు జిల్లా వాజేడు - వెంకటాపురం మండలాలలో నెలకొంది.. ఇదిలా ఉండగా స్థానిక చెరువులైన సాగుకి ఉపయోగపడతాయిబీ అనుకునే లోపే" ప్రభుత్వ భూములలో వ్యవసాయ సాగుకు సంబంధించినటువంటి నూగురు, చిరుతపల్లి, కంకలవాగు, వాజేడు, గ్రామాల్లోని చెరువులను, కుంటలను, దొంగ పట్టా పేర్లతో కబ్జా చేస్తున్న.? రెవిన్యూ శాఖ అధికారులు మాత్రం చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్న తీరు పై ముడుపులు అందే ఉంటాయని ప్రజాస్వామ్యంలో పలు ఆరోపణలు వెలుగుచూస్తున్నాయి... రాజ్యాంగ రచయితకు నివాళులు అర్పించాలి అని తెలిసిన నేటి నా తెలంగాణ ప్రభుత్వానికి, గిరిజన ప్రభావిత ప్రాంతాలలో రాజ్యాంగ చట్టాలను ఉల్లంఘిస్తున్న అధికారులకు జోలపుచ్చడం పై, ప్రజల మదిలో ప్రశ్నార్ధకంగా మారిన దుస్థితి నేడు నా తెలంగాణ పరిస్థితి.... అప్పటి కాలంలో దళార్ల ఆగడాలను అరికట్టేందుకు బడుగు బలహీన కులాల నుంచి ప్రభుత్వం చే నిషేదింపబడ్డ సంఘాలు.. ఆనాడు అంధకారంలోంచి విప్లవ జ్యోతిగా ఎగిసిన. గొంతులు గలమై, ఆయుధమై, ప్రశ్నించింది, బహుశా ఇలాంటి సమస్యల గురించి కాబోలు.! నేడు ఆధునికంగా దేశం ఎంత ఎదిగిన రైతన్న ఆశలు మాత్రం కలగానే మిగిలిపోతున్నాయి.. రైతుల అమాయకత్వాన్ని అదునుగా భావించి గిరిజన ప్రాంతాలలో పలు రకాల అక్రమాలకు అక్రమార్కులు తెరలేపి, అధికారులను మామూళ్ల మత్తులో జో కొట్టి.! రైతుల శ్రమ దోపిడీకి పాల్పడుతూ.. నిజాయితీకి నిప్పు పెడుతున్న దళారుల దందాను... అరికట్టేందుకు మరొక భారతీయుడే రావాలా.? నేడు నా రైతన్నలు సరిపోరా.! వరి బోనస్ పథకం బోగస్ కాకుండా అర్హులైన రైతుకి అందేలా ప్రభుత్వమే శ్రద్ధ వహించాలి.. అదేవిధంగా రైతుల రుణమాఫీ పట్ల ప్రస్తుత ప్రభుత్వం ప్రచారంలో వెల్లడించిన, హామీలను అందించాలి...రైతే రాజు అని అసెంబ్లీలో ప్రస్తావించే ప్రభుత్వం ప్రస్తుత పరిస్థితులను మరో మారు దృష్టిలో పెట్టుకొని రైతన్నల నిత్య సమస్యల పట్ల శాశ్వత పరిష్కారం వచ్చేదాకా ప్రభుత్వమే పట్టించుకోవాలని రైతన్నలు వారి ఆవేదనను వ్యక్తం చేశారు...

# మరో 3 లక్షల మంది రైతులకు నేడు రుణమాఫీ

- మొదటి పేజి తరువాయి
మూడు లక్షల మంది రైతులకు రూ.3,000 కోట్లను శనివారం విడుదల చేస్తామని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇప్పటికే ప్రకటించడం ప్రాధాన్యం సంతరించుకుంది. దీనిపైనే సీఎం విధాన నిర్ణయం వెల్లడించే అవకాశం ఉన్నట్లు తెలిసింది.

**భారీగా హాజరవుతున్న రైతులు**

మహబూబ్‌నగర్‌లో రైతుపండగ గురువారం ప్రారంభమైంది. వ్యవసాయం, ఉద్యాన, పశువైద్య, మత్స్య, పాడి రంగాలకు చెందిన స్టాళ్లను ఏర్పాటు చేసి అన్నదాతలకు అవగాహన కల్పిస్తున్నారు. పంటలు, వ్యవసాయ పద్ధతులు, యంత్రాలు, ఎరువులు, పురుగుమందులు, ప్రకృతి సేద్యం తదితర అంశాలను అధికారులు, శాస్త్రవేత్తలు, ఆదర్శ రైతులు వివరిస్తున్నారు. సాగుపై డాక్యుమెంటరీని ప్రదర్శిస్తున్నారు. ఈ కార్యక్రమాలకు తొలి రెండు రోజుల్లో రైతులు భారీగా హాజరయ్యారు. శనివారం సాయంత్రం వరకు సదస్సు కొనసాగుతుంది. ఈ సదస్సులో శనివారం సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొంటారు. వివిధ స్టాళ్లను సందర్శించి, రైతులతో మాట్లాడతారు. అనంతరం జరిగే సభలో ప్రసంగిస్తారు. సభకు అన్ని జిల్లాల నుంచి లక్ష మందికిపైగా రైతులను సమీకరించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. మంత్రులంతా ఈ సభకు హాజరవుతారు.

రూ.2 లక్షల పంట రుణాల మాఫీ పథకం కింద ఇప్పటి వరకు 22,22,067 మంది రైతులకు రూ.17,869.22 కోట్లు మాఫీ అయ్యాయి. మొదటి విడత కింద జులై 18న 11,34,412 మందికి రూ.లక్ష వరకు రూ.6034.97 కోట్లను, రెండో విడతలో 6,40,823 మందికి రూ.1.50 లక్షల వరకు రూ.6190.01 కోట్లను, మూడో విడతగా ఆగస్టు 15న 4,46,832 మందికి రూ.2 లక్షల వరకు రూ.5644.24 కోట్లు జమయ్యాయి. రేషన్‌కార్డు లేకపోవడం, బ్యాంకు ఖాతాలు, ఆధార్ కార్డుల్లో తప్పులు, ఇతర సాంకేతిక కారణాలతో మూడు లక్షల మందికి రుణమాఫీ జరగలేదని వ్యవసాయాధికారులు సర్వేలో గుర్తించారు. వీరందరికీ రుణమాఫీ చేయడానికి రూ.3,000 కోట్లు అవసరమని అధికారులు నివేదించారు. ఈ మేరకు ఆర్థికశాఖ నిధులను సిద్ధం చేసినట్లు తెలిసింది. సీఎం ప్రకటన చేయగానే వీటిని నేరుగా ఆయా రైతుల ఖాతాల్లో జమ చేస్తారు.

# తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశం

పాఠశాల విద్యావ్యవస్థకే అతి పెద్ద పండుగగా రాష్ట్ర వ్యాప్తంగా డిసెంబర్ 7న నిర్వహించనున్న తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశం (పీటీఎం)లో పాల్గొని విజయవంతం చేయాలని ఏపీ విద్యా, ఐటీ, మానవవనరు శాఖల మంత్రి నారా లోకేశ్ కోరారు. ఈ మేరకు ప్రజాప్రతినిధులు, దాతలు, పూర్వవిద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలను ఆహ్వానిస్తూ ఆయన లేఖ విడుదల చేశారు. "పాఠశాల విద్యావ్యవస్థకే అతి పెద్ద పండుగగా రాష్ట్ర వ్యాప్తంగా డిసెంబర్ 7వ తేదీన నిర్వహించనున్న తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశం (పీటీఎం)లో పాల్గొని విజయవంతం చేస్తారని కోరుతున్నాను. ఈ సమావేశం పాఠశాలల బలోపేతానికి, విద్యార్థి వికాసానికి, సమస్యల పరిష్కారానికి దిక్సూచిగా నిలుస్తుంది. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య ఓ ఆత్మీయ వారధిని నిర్మిస్తుంది. ఎడ్యుకేట్, ఎంగేజ్, ఎంపవర్ లక్ష్యాలతో దేశంలోనే తొలిసారిగా రాష్ట్రమంతా ఒకేసారి డిసెంబర్ 7న విద్యార్థుల తల్లిదండ్రులు,

ఉపాధ్యాయుల సమావేశం పండుగ వాతావరణంలో నిర్వహించాలని నిర్ణయించాం. ఇందులో వార్డు సభ్యుల నుంచి పార్లమెంటు సభ్యుల వరకూ.. సర్పంచ్ నుంచి ముఖ్యమంత్రి వరకూ ప్రజాప్రతినిధులు అందరూ రాజకీయాలకు అతీతంగా..అంతా ఒకే పాఠశాలలో కాకుండా, వారి వారి గ్రామాల పాఠశాలల్లో జరిగే మెగా పేరెంట్-టీచర్ మీటింగ్‌లో పాల్గొనాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

ఈ సమావేశం ద్వారా పిల్లల చదువు, ప్రవర్తన, క్రమశిక్షణ తల్లిదండ్రులు తెలుసుకోవచ్చు. పిల్లల సమస్యలు, అభ్యసనా సామర్థ్యాలు, క్రీడలు, కళలు పట్ల ఆసక్తులను టీచర్ ముందుంచి వారిని మరింతగా ఆయా అంశాల్లో పరిణతి సాధించేలా ప్రోత్సహించవచ్చు. విద్యావ్యవస్థను రాజకీయాలకు దూరంగా ఉంచడం.. విద్య నేర్చుకునే పిల్లలు, వారి తల్లిదండ్రులను పాఠశాలలకు దగ్గర చేయడం అనేది మన ప్రభుత్వం లక్ష్యం. పేరెంట్- టీచర్ మీటింగుకి హాజరయ్యే ప్రజాప్రతినిధులు అందరూ ఏ పార్టీకి ప్రాతినిధ్యం వహిస్తున్నా.. మీ పార్టీ జెండాలు, కండువాలు, రంగులు వేసుకుని రావొద్దని విజ్ఞప్తి చేస్తున్నాను. పాఠశాలలకు విరాళాలు ఇచ్చిన దాతలు, పాఠశాలల అభివృద్ధికి దోహదపడే పూర్వవిద్యార్థులు, స్వచ్ఛంద సేవా సంస్థలు కూడా డిసెంబర్ 7న జరగబోయే మెగా పేరెంట్-టీచర్ మీటింగ్ లో భాగం కావాలని మనస్ఫూర్తిగా కోరుతూ అందరికీ ఇదే నా ఆత్మీయ ఆహ్వానం." అని మంత్రి లోకేశ్ ఆహ్వాన లేఖలో పేర్కొన్నారు.

# అందుకు వైఎస్ జగన్‌కి ఆస్కార్ ఇవ్వాలి..

మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డిపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మరోసారి 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా తీవ్ర విమర్శలు గుప్పించారు. అబ ద్ధాలను అందంగా అల్లడంలో మాజీ ముఖ్యమంత్రి జగన్‌కి ఆస్కార్ అవార్డు ఇవ్వాలని షర్మిల వ్యాఖ్యానించారు. శాలు వాలు, సన్మానాలు, అవార్డులు కోరుకొనే ముందు జగన్ కొన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పాలన్నారు. "2021 మే నెలలో సెకీ వేసిన వేలంలో యూనిట్ ధర గరిష్టంగా రూ.2.14 పైసలు ఉంటే, తమరు రూ 2.49 పైసలకు కొన్నందుకు శాలువాలు కప్పాలా ? అదానీ వద్ద గుజరాత్ రాష్ట్రం యూనిట్ ధర రూ 1.99 పైసలకే కొంటే.. అదే కంపెనీ నుంచి 50 పైసలు ఎక్కువ పెట్టి, రూ.2.49 పైసలకు కొన్నందుకు మీకు సన్మానాలు చేయాలా? అదానీతో ఒప్పందా నికి దేశంలో ఏ రాష్ట్రం ముందుకు రాకుంటే.. ఆగమేఘాల మీద ఒప్పందానికి మీరు ముందుకు వచ్చినందుకు మీకు అవార్డులు ఇవ్వాలా ? ట్రాన్స్మిషన్ ఛార్జీల భారం అక్కడ ఇక్కడ లేకుంటే గుజరాత్‌కి ఇచ్చిన రేటు ప్రకారం ఏపీకి రూ 1.99 పైసలకు అదానీ ఎందుకు ఇవ్వలేదు ? రూ.2.49 రేటుకు మీరెందుకు ఒప్పుకున్నారు ? ట్రాన్స్మిషన్ ఛార్జీలు గరిష్ఠంగా యూనిట్ రూ.1.70 పైసలు పడతాయని మీ హయాంలోనే ఇంధన శాఖ చెప్తుంటే ఎటువంటి ఛార్జీలు లేవని చెప్పే మీ మాటలు శుద్ధ అబద్ధం కాదా ? ఒక ముఖ్యమంత్రిని ఒక వ్యాపారవేత్త అధికారికంగా కలిస్తే గోప్యత పాటించడం దేశంలో ఎక్కడైనా ఉందా ? దమ్ముంటే జగన్ మోహన్ రెడ్డి గారు సమాధానం చెప్పాలి.నిజమే.. అదానీతో మీ ఒప్పందం రాష్ట్రంలోనే కాదు అంతర్జాతీయంగా చరిత్ర. అదానీ కలవడం ఒక చరిత్ర. రూ.1750 కోట్లు నేరుగా ముఖ్యమంత్రికి ముడుపులు ఇవ్వడం చరిత్ర. ఎవడు కొనేందుకు ముందుకు రాని విద్యుత్‌ను బంపర్ ఆఫర్‌గా ప్రకటించుకోవడం చరిత్ర. గంటల్లోనే క్యాబినెట్ పెట్టడం చరిత్ర. ప్రజా అభిప్రాయం లేకుండా గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం చరిత్ర. అదానీ కోసం అన్ని టెండర్లు రద్దు చేయడం చరిత్ర. ఒక వ్యక్తి స్వప్రయోజనాల కోసం ఏపీ రాష్ట్ర ప్రజల నెత్తిన రూ.1.67 లక్షల కోట్ల భారాన్ని మోపడం చరిత్ర. ప్రపంచం మొత్తం ఇప్పుడు తమరి అవినీతి గురించి మాట్లాడుకోవడం మీ గొప్ప చరిత్ర. భూగోళం అవినీతి పరుల జాబితాలో మీపేరు చేరడం మీకు పెద్ద చరిత్ర.అమెరికా దర్యాప్తు సంస్థలు ఇచ్చిన రిపోర్ట్ లో నాపేరు ఎక్కడుందని బుకాయించే జగన్... ఆంధ్రప్రదేశ్ చీఫ్ మినిస్టర్ అంటే ఆనాడు మీరు కారా.. ఆ కుర్చీలో మీరు కాకుండా మిమ్మల్ని నడిపించే వాళ్లు కూర్చున్నారా..? ఇదేం ఆఫ్ బేస్ట్ నాలెడ్జ్ ? ఇదేం అహంకారపు తిరస్కరణ సమాధానం..? మీరు అవినీతి చేశారని చెప్పింది మేము కాదు. అమెరికా అధికారిక దర్యాప్తు సంస్థలు ఎఫ్‌బీఐ, ఎస్ఈసీ స్వయంగా రిపోర్ట్ ఇచ్చాయి. సోలార్ పవర్ ఒప్పందాల్లో రూ.1750 కోట్లు ఏపీ చీఫ్ మినిస్టర్‌కి ఇచ్చారని తమ దర్యాప్తు లో కుండబద్దలు కొట్టాయి. ముడుపులు ముట్టాకే ఒప్పందాలు చేసుకున్నారని ఓ వంద పేజీల రిపోర్ట్ కూడా ఇచ్చాయి. వివిధ సోర్స్ ల నుంచి సాక్ష్యాలు, ఆధారాలు సమీకరించాం అని రిపోర్ట్ లో స్పష్టంగా పేర్కొన్నాయి.

# రాష్ట్రంలో హాట్ టాపిక్‌గా దీక్షా దివస్.. సెంటి 'మంట' ఫలించేనా..?

హైదరాబాద్: దీక్షా దివస్.. నవంబర్ 29న మాజీ సీఎం, టీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కరీంనగర్ వేదికగా తెలంగాణ కోసం దీక్ష ప్రారంభించిన రోజు.. హైదరాబాద్ ను ఫ్రీజోన్ గా పరిగణిస్తూ జారీ అయిన 14 ఎఫ్ ఉత్తర్వులకు వ్యతిరేకంగా కేసీఆర్ దీక్షకు దిగారు. కరీంనగర్ నుంచి సిద్ధిపేటలోని దీక్షా స్థలికి వెళ్తున్న కేసీఆర్ ను అల్గునూరు చౌరస్తా వద్ద పోలీసులు అరెస్టు చేశారు. దీంతో నిరుద్యోగులు, తెలంగాణ ఉద్యమకారులు ఉవ్వెత్తున్న ఎగిసిపడ్డారు. అడుగడుగునా అడ్డు తగిలారు. ఈ ఘటన జరిగి.. ఇవాళ్టికి పదిహేనేళ్లు పూర్తయింది. పదేండ్లు అధికారంలో ఉన్న గులాబీ పార్టీ దీక్షా దివస్ ను ఈ స్థాయిలో ఎప్పుడూ నిర్వహించలేదు. ఇవాళ రాష్ట్ర వ్యాప్తంగా దీక్షా దివస్ నిర్వహిస్తోంది బీఆర్ఎస్.. కేసీఆర్ లేకుండానే ఈ కార్యక్రమాలను చేస్తోంది. సరిగ్గా ఏడాది క్రితం అధికారంలో కోల్పోయిన బీఆర్ఎస్ పార్టీ ఇప్పుడు మళ్లీ మూలాలను వెతక్కుంటోంది. ఎక్కడి నుంచి ప్రయాణం ప్రారంభించిందో మళ్లీ అక్కడికి చేరడమే సేఫ్ అనే భావనతో ఉన్నట్టు కనిపిస్తోంది.

సమితిగా ఆవిర్భవించిన గులాబీ పార్టీ తర్వాత జాతీయ రాజకీయాలపై మక్కువతో బీఆర్ఎస్ గా మారింది. తర్వాత అసెంబ్లీ ఎన్నికల్లో బొక్కబోర్లా పడింది. కేవలం 39 సీట్లు సాధించింది. పార్లమెంటు ఎన్నికల్లో ఉనికి కోల్పోయింది. ఎక్కువ మంది అభ్యర్థులకు కనీసం డిపాజిట్లు కూడా దక్కలేదు. పునరాలోచనలో పడిన బీఆర్ఎస్.. మళ్లీ యూటర్న్ తీసుకోబోతోందనే సంకేతాలు వచ్చాయి. ముఖ్య నేతలు కూడా ధ్రువీకరించారు. ఇదే సమయంలో పూర్వవైభవం కోసం మళ్లీ సెంటిమెంట్ ను రగిలించే పనిలో పడిందనే వాదన బలంగా వినిపిస్తోంది.

**హాట్ టాపిక్‌గా దీక్షా దివస్**

కేసీఆర్ దీక్ష చేసి ఇప్పటికీ 15 ఏండ్లు పూర్తవుతోంది. నిజానికి కేసీఆర్ చేసింది 14ఎఫ్ రద్దు కోసం.. అది కాస్తా తెలంగాణ టర్న్ తీసుకుంది. డిసెంబర్ 9న తెలంగాణ ఏర్పాటు చేస్తున్నట్టు అప్పటి యూపీఏ ప్రభుత్వం తొలి ప్రకటన చేసింది. తర్వాత ఆ ప్రకటన వెనక్కి వెళ్లింది. దీంతో ఊరూరా జేఏసీలు ఏర్పడ్డాయి.. ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసి పడింది. స్వరాష్ట్ర సాధనకు బాటలు పడ్డాయి. సబ్బండ వర్ణాలు సమరనాదం వినిపించడం.. ఊరూరా జేఏసీలు ఏర్పడటంతో, పల్లె, పట్టణం ఒక్కటయ్యాయి. తెలంగాణ ఏర్పడ్డ నాటి నుంచి బీఆర్ఎస్ దీక్షా దివస్ ను నిర్వహిస్తోంది. పదేండ్లు అధికారంలో ఉన్న కేసీఆర్ ఒక్క సారి కూడా దీక్షా దివస్ లో పాల్గొన లేదు. ఎప్పటి లాగే ఈ సారి కూడా కేసీఆర్ లేకుండానే ప్రోగ్రామ్స్ కు కారు పార్టీ శ్రీకారం చుట్టడం గమనార్హం.

**వర్కవుట్ అవుతుందా..?**

రాష్ట్రంలో అధికారం కోల్పోయిన బీఆర్ఎస్.. తిరిగి పూర్వ వైభవం కోసం ప్రయత్నిస్తోంది. కేసీఆర్ ఫాంహౌస్ కే పరిమితమయ్యారు. కనీసం అసెంబ్లీకి కూడా రావడం లేదు. కేటీఆర్, హరీశ్ రావు అధికార పక్షంపై పోటాపోటీగా దాడి చేస్తున్నారు. ఎవరికి వారుగా ప్రోగ్రామ్స్ చేస్తూ.. పార్టీని లైమ్ లైట్ లో ఉంచే ప్రయత్నం చేస్తున్నారు. బీసీ ఎజెండాతో ఇటీవలే కేసీఆర్ తనయ, ఎమ్మెల్సీ కవిత కూడా కార్యాచరణ ప్రారంభించారు. ఈ తరుణంలోనే దీక్షా దివస్ రావడంతో దానిని ఉపయోగించుకొని సెంటిమెంట్ రగిలించేందుకు బీఆర్ఎస్ ప్రయత్నాలను ముమ్మరం చేసింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్వయంగా కరీంనగర్ లో కార్యక్రమాన్ని నిర్వహించేందుకు బయల్దేరడం విశేషం.

# వెనక్కి తగ్గిన తెలంగాణ ప్రభుత్వం.. లగచర్ల భూసేకరణ నిలిపివేస్తూ ప్రకటన

లగచర్ల భూసేకర ణ విషయంలో తెలంగాణ ప్రభుత్వం వెనక్కి తగ్గింది. భూసేకరణ నిలిపివేస్తూ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసింది. లగచర్ల ఫార్మాపై అభిప్రాయ సేకరణకు వెళ్లిన కలెక్టర్, అధికారులపై రైతుల దాడి ఘటన తర్వాత అర్ధరాత్రి అరెస్టులు, పోలీసుల మోహరిం పులతో పరిస్థితులు ఉద్రిక్తతకు దారితీసిన విషయం తెలిసిందే. ఆ తర్వాత బాధితులు అరెస్టులకు వ్యతిరేకంగా నిరసనకు దిగారు.

జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్సీ) కూడా ఆశ్రయించారు. ఈ క్రమంలోనే ఎన్‌హెచ్‌ఆర్సీ దీనిపై విచారణ చేపట్టింది. ఇలాంటి సమయంలో రేవంత్ సర్కార్ వెనక్కి తగ్గడం గమనార్హం.

## ఇందిరమ్మ ఇళ్లలో అదనపు గదులకు అనుమతి

- మొదటి పేజి తరువాయి
పొరపాట్లకు తావివ్వవద్దన్నారు.ఆదివాసీ ప్రాంతాలు, ఐటీడీఏ పరిధిలో ప్రత్యేక కోటా ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు అదనపు గదులు నిర్మించుకోవడానికి లబ్ధిదారులు ఆసక్తి కనబరిస్తే అనుమతించాలన్నారు. ఈ పథకం సమర్థవంతంగా అమలు చేయాలని, ఇందుకు అవసరమైన అధికారులు, సిబ్బందిని గృహ నిర్మాణ శాఖ నియమించుకోవాలని సూచించారు. లేనివారు, పారిశుద్ధ్య కార్మికులను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. తొలి దశలో సొంత స్థలాలు ఉన్న వారికే ప్రాధాన్యమిస్తున్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల విషయమై గ్రామకార్యదర్శితో పాటు మండలస్థాయి అధికారులను బాధ్యులను చేయడంతో పాటు తగినటువంటి సాంకేతికతను వినియోగించుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇందిరమ్మ ఇళ్ల మొబైల్ యాప్‌లో లోటుపాట్లు లేకుండా చూడాలన్నారు. లబ్ధిదారులకు ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. శాఖాపరంగా కూడా ఎలాంటి పొరపాట్లకు తావివ్వవద్దన్నారు.

ఆదివాసీ ప్రాంతాలు, ఐటీడీఏ పరిధిలో ప్రత్యేక కోటా ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు అదనపు గదులు నిర్మించుకోవడానికి లబ్ధిదారులు ఆసక్తి కనబరిస్తే అనుమతించాలన్నారు. ఈ పథకం సమర్థవంతంగా అమలు చేయాలని, ఇందుకు అవసరమైన అధికారులు, సిబ్బందిని గృహ నిర్మాణ శాఖ నియమించుకోవాలని సూచించారు.

# రేవంత్ రెడ్డి నీకు తెలంగాణ ఉద్యమ చరిత్ర తెలుసా

- మొదటి పేజి తరువాయి
సిఎం కాబోతున్నారని..పార్టీ శ్రేణులు, ప్రజలు అధైర్య పడొద్దని అన్నారు. ఈ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, సోనియా గాంధీలను ఉద్దేశించి ఘాటైన వ్యాఖ్యలు చేశారు ఎర్రబెల్లి.రేవంత్ రెడ్డి నీకు తెలంగాణ ఉద్యమ చరిత్ర తెలుసా అంటూ ఎద్దేవా చేశారు.వెయ్యి మంది తెలంగాణ బిడ్డలను బలి తీసుకున్న బలి దేవత సోనియాగాంధీ అని, రేవంత్ రెడ్డికి సిగ్గులేదని.. సోనియాగాంధీని నాడు బలి దేవతన్న రేవంత్ రెడ్డి ఇప్పుడు దేవత అంటున్నాడని మండిపడ్డారు ఎర్రబెల్లి.

తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలో నెంబర్ వన్ చేసిన ఘనత కేసిఆర్ ది అని.. కాంగ్రెస్ కు ఓటువేసిన ప్రజలంతా తప్పు చేశామని భావిస్తున్నారని అన్నారు ఎర్రబెల్లి దయాకర్ రావు.

# గురుకులాల్లో కుట్రల వెనుక ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ హస్తం ఉంది

- మొదటి పేజి తరువాయి
బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌పై మంత్రి కొండా సురేఖ సంచలన ఆరోపణలు చేశారు. గురుకులాల్లో కుట్రల వెనుక ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హస్తం ఉందని ఆమె ఆరోపించారు. గతంలో ఆయన గురుకులాల కార్యదర్శిగా పని చేశారని గుర్తు చేశారు. తన అనుచరులనే సిబ్బందిగా నియమించుకున్నట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో గురుకులాల కుట్రల వెనుక ఆయన హస్తం ఉందన్నారు. ఈరోజు ఆమె మీడియాతో మాట్లాడుతూ... సంక్షేమ హాస్టళ్లను గత ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. హాస్టళ్లలోని విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దే బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక హాస్టల్లో ఓ విద్యార్థిని చనిపోయిందన్నారు. బాధిత విద్యార్థినికి ప్రత్యేక వైద్య సదుపాయం అందించామన్నారు. దురదృష్టవశాత్తూ చనిపోయిందన్నారు. ఆమె మృతిపై రాజకీయం చేయవద్దని కోరారు.బీఆర్ఎస్ హయాంలో హాస్టళ్లలో భోజనంలో పురుగులు వచ్చేవన్నారు. సంక్షేమ హాస్టళ్లలో సదుపాయాలు కొరవడినా బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపించారు. విద్యార్థిని మృతిని రాజకీయం చేయవద్దని కోరారు.

**అందుకే కేటీఆర్ పదేపదే జైలుకు పోతా అంటున్నాడు**

కేటీఆర్ ఏదో తప్పు చేసినట్లున్నాడని, అందుకే జైలుకు పోతానని పదేపదే అంటున్నాడని మంత్రి అన్నారు. గిరిజనుల కోసం జైలుకు పోతానంటున్నాడు... మూసీ నది కోసం జైలుకు పోతానని అంటున్నాడు... కానీ తాను చేసిన తప్పులకు జైలుకు పోతానని కేటీఆర్‌కు తెలుసు... అందుకే ప్రజల కోసం జైలుకు పోతానని అంటున్నాడని విమర్శించారు.

బీఆర్ఎస్ హయాంలో తాను కూడా ఎమ్మెల్యేగా ఉన్నానని, కానీ కేసీఆర్ లేదా కేటీఆర్ ఎప్పుడైనా ఎమ్మెల్యేలను కలిసి సమస్యలు విన్నారా? అని ప్రశ్నించారు. కనీసం వారు మంత్రులకు కూడా దొరకలేదని విమర్శించారు. కానీ ఈరోజు నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. ప్రజలు ఐదేళ్లు పాలించాలని అధికారం ఇస్తే ప్రభుత్వాన్ని దింపుతానని సైకోరావు అనడం విడ్డూరమని కేటీఆర్‌ను ఉద్దేశించి అన్నారు.

కానీ తాను చేసిన తప్పులకు జైలుకు పోతానని కేటీఆర్‌కు తెలుసునన్నాడు

# బంగాళాఖాతంలో 'ఫెంగల్' తుపాను...

- మొదటి పేజి తరువాయి
మారిన తర్వాత వాయవ్య దిశగా పయనిస్తూ, (నవంబరు 30) మధ్యాహ్నానికి కారైక్కాల్-మహాబలిపురం మధ్య తీరం దాటనుంది. ఈ తుపానుకు ఐఎండీ 'ఫెంగల్' అని నామకరణం చేసింది. ఏపీలోని దక్షిణ కోస్తా, రాయలసీమలో ఇవాళ, రేపు కొన్ని చోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు పడతాయని ఐఎండీ వెల్లడించింది. నెల్లూరు, చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. దక్షిణ కోస్తాలో గరిష్ఠంగా గంటకు 75 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని తెలిపింది. మత్స్యకారులు వేటకు వెళ్లరాదని స్పష్టం చేసింది. ఇప్పటికే వేటకు వెళ్లిన వారు వెంటనే తీరానికి చేరుకోవాలని సూచించింది. కాగా, తుపాను నేపథ్యంలో, ఏపీలోని కృష్ణపట్నం, నిజాంపట్నం పోర్టుల్లో మూడో నెంబరు ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. రాష్ట్రంలోని మిగిలిన పోర్టుల్లో ఒకటో నెంబరు ప్రమాద హెచ్చరిక జారీ చేశారు.

## రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల బందు ను జయప్రదం చేయండి.

- రోజు, రోజుకు విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం.
- ఈ నెల 30 న ఫుడ్ ఫాయిజన్ ఘటనలు పై ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసనగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల బంద్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 29,** భారత విద్యార్థి ఫెడరేషన్ ( ఎస్ ఎఫ్ ఐ) భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ పాఠశాల నందు రాష్ట్రవ్యాప్త బందు ను జయప్రదం చేయాలని కార్యక్రమం నిర్వహించరు. రాష్ట్రంలో వరుసగా ఫుడ్ ఫాయిజన్ ఘటనలు జరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వం స్పందించడం లేదు. ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోవడం లేదు. విద్యార్థులు చనిపోతున్న అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదనీ పట్టణ నాయకులు కొప్పుల, రవీందర్ అన్నారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ... పాఠశాల సంక్షేమ వసతిగృహాలు, గురుకులాలు సమస్యలతో సతమతం అవుతున్నాయి. రక్షణ కరువై, పర్యవేక్షణ లేకుండా పోతున్నాయి. నాసిరకం భోజనం వల్ల ఫుడ్ పాయిజన్ తో విద్యార్థులు రోజురోజుకీ పిట్టల రాలిపోతుంటే ప్రభుత్వం కళ్ళు ఉండి కూడా చూడలేని గుడ్డి వాడిలా వ్యవహరిస్తుందని,రాష్ట్రంలో ముఖ్యమైన విద్యారంగానికి విద్యా శాఖమంత్రి లేకుండానే ఒక్క సంవత్సరం గడిచిపోతుంది. ఈ సమస్యలు పై కనీసం సమీక్ష చేసే పరిస్థితి రాష్ట్రంలో లేకుండా పోయింది. అందుకే ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 30 న ప్రభుత్వ పాఠశాలల బంద్ ఎస్ఎఫ్ఐ నిర్వహిస్తుంది. తక్షణమే ముఖ్య మంత్రి విద్యాశాఖ, వసతిగృహాలు, గురుకులాలు, కెజిబివిల పై రివ్యూ చేసి , సమస్యలు పరిష్కారం చేయాలని ఎస్ఎఫ్ఐ కోరుతుంది. పెరిగిన ధరలకు అనుకూలంగా నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని డిమాండ్ చేశారు, విద్యాశాఖ మంత్రి ని తక్షణమే నియమించాలని డిమాండ్ చేస్తోంది. లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఈ సమస్య పై సమరశీల పోరాటలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. 30 న రాష్ట్ర వ్యాప్తంగా బంద్ జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ పిలుపు నిస్తుందని భద్రాచలం లో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలన్నీ స్వచ్ఛందంగా బందు ను జయప్రదం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

## లకావత్ వెంకటేశ్వర్లుకి అభినందనల వెల్లువ




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 29,** తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులుగా లకావత్ వెంకటేశ్వర్లు ని నియామకం చేసిన సందర్భంగా శుక్రవారం స్థానిక శ్రీ అభయాంజనేయ స్వామి పార్క్ ప్రాంగణంలో గ్రీన్ భద్రాద్రి, లయన్స్ క్లబ్, రెడ్ క్రాస్, రోటరీ క్లబ్ వారి సంయుక్త ఆధ్వర్యంలో భారీ ఎత్తున అభినదన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన వక్తలు మాట్లాడుతూ, లకావత్ వెంకటేశ్వర్లు గతం లొ దిశ కమిటీ సభ్యులుగా, తదుపరి ఆత్మ కమిటీ చైర్మన్ గా, ప్రస్తుతం జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులుగా అంచెలంచెలుగా ఎదుగుతున్న, అందరితో సౌమ్యంగా ఉంటు, అందరి మనిషిగా ఉంటున్న ఎల్. వి. మున్ముందు మరిన్ని పదవులు అలంకరించాలని, భవిష్యత్తులో భద్రాచలం అభివృద్ధికి తోడ్పాటు అందివాలని, ఈ యొక్క భద్రాద్రి పౌరులదరికి దక్కినట్లు భావిస్తున్నామని వక్తలు తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో యశోద రాంబాబు, పాకాల దుర్గాప్రసాద్, మోటార్ వెహికల్ ఇన్ఫక్టర్ సంఘం వెంకట పుల్లయ్య, లయన్స్ క్లబ్ అధ్యక్షులు రామలింగేశ్వరరావు, గ్రీన్ భద్రాద్రి ఫాస్ట్ ప్రెసిడెంట్ లయన్ డా. గోళ్ళ భూపతి రావు, రోటరీ క్లబ్ అధ్యక్షులు బాలాజీ , కార్యదర్శి సాగర్, కోశాధికారి శ్రీనివాస్, ప్రభాకర్ గుప్తా, హరిశ్చంద్ర నాయక్, ఫెర్టిలైజర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సత్తిరాజు, పరిమి సోమశేఖర్, పల్లింటి దేశప్ప, సోమరౌతు శ్రీనివాస్, గాదె మాధవ రెడ్డి, ఎస్. కె. అజీమ్, చారుగుళ్ళ శ్రీనివాస్, పామరాజు తిరుమలరావు, కామిశెట్టి కృష్ణార్జునారావు రావు, చారుగుళ్ళ వెంకట నాగ భూషణం, కుంచాల రాజారాం, రఫీ, పరిటాల విష్ణుమూర్తి, వీధుల రాంబాబు పూసం రవి కుమారి, బ్రహ్మారెడ్డి, సానికొమ్ము శంకర్ రెడ్డి, అన్నె రాంరెడ్డి, కొత్తా రామకృష్ణ, వెంకటేశ్వర రావు, మొతుకూరి వీరయ్య, భూషణ రావు, చలపతిరావు, బన్సీలాల్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు దంపతులు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 29,** భద్రాచలం వెంకటేశ్వర కాలనీలో వేంచేసి ఉన్న శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి వారిని దర్శనం కొరకు గాదె మాధవరెడ్డి దంపతులు స్థానిక ఎమ్మెల్యే పెళ్లిరోజు సందర్భంగా ఆహ్వానించగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్ రావు, ప్రవీణ దంపతులు స్వామి వారిని దర్శనం చేసుకున్నారు. ప్రధాన అర్చకులు దంపతులను శాలువాతో సత్కరించి స్వామివారి ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు అరికెల తిరుపతిరావు, చింతాటి చిట్టిబాబు, నర్రా రాము, భీమవరపు వెంకటరెడ్డి, దొడ్డిపట్ల కోటేష్, అన్నె సత్య నారాయణమూర్తి, చింతాడి రామకృష్ణ, గాడి విజయ్, ఆకుల వెంకట్, పుల్లగిరి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# పేదల లో అత్యంత పేదలకు మాత్రమే డబల్ బెడ్ రూమ్ ఇల్లు అందాలి.

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,( సాయి కౌశిక్), నవంబర్ 29,** పేదల లో అత్యంత నిరుపేదలకు మాత్రమే డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు అవ్వాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శుక్రవారం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక, సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీ మరియు జిల్లాలో నెలకొన్న భూ సమస్యల పై ఆర్డీవోలు, జిల్లా అధికారులు మరియు జిల్లాలోని అందరు తాసిల్దారుల తో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీ వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. కొత్తగూడెం లక్ష్మీదేవి పల్లి, పాల్వంచ, అశ్వరావుపేట, చర్ల మండలాల్లో డేటా ఎంట్రీ పురోగతిపై అసహనం వ్యక్తం చేశారు. కరకగూడెం మరియు చర్ల మండలాలు ఆరు మూల ప్రాంతాల్లో ఉండటం, విద్యుత్ అంతరాయం, నెట్వర్క్ సమస్య మరియు డేటా ఎంట్రీ ఆపరేటర్లు కొరత ఉన్నందువలన బూర్గంపాడు మండలం డేటా ఎంట్రీ ప్రక్రియ పూర్తి అయిన తర్వాత కరకగూడెం మరియు చర్ల మండలం డేటా ఎంట్రీ ప్రక్రియను చేపట్టాలని, భద్రాచలం ఆర్డీవో ని పర్యవేక్షించాల్సిందిగా ఆదేశించారు.

జిల్లాలో పూర్తి అయిన డబల్ బెడ్ రూమ్ ఇళ్లకు లబ్ధిదారులు ఎంపిక కు తాసిల్దారులు అందరూ క్షేత్రస్థాయిలో అన్ని గ్రామాలలో పర్యటించి పేదలలో అత్యంత పేద వాళ్లకు మాత్రమే లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పిల్లలతో జీవనం సాగిస్తున్న ఒంటరి మహిళలు, వితంతువులు, గుడిసెల లో జీవనం సాగిస్తున్న వారిని గుర్తించాలన్నారు. తాసిల్దారులందరూ శుక్రవారం తమ పరిధిలోడికి వచ్చిన దరఖాస్తులను ప్రత్యక్షంగా తనిఖీ చేసి, పేదవారిని గుర్తించి నివేదికలు అందజేయాలని ఆదేశించారు. తాసిల్దారులు గుర్తించిన పేదవారిని ఆర్డీవోలు క్షేత్రస్థాయిలో విచారించి తుది జాబితా సిద్ధం చేయాలని కొత్తగూడెం మరియు భద్రాచలం ఆర్డీవో లను ఆదేశించారు. లబ్ధిదారుల ఎంపికలో అధికారులు మరియు ఉద్యోగస్తులు ఎటువంటి పైరవీలు లేదా అవకతవకలకు పాల్పడిన ఉపేక్షించేది లేదు అని కలెక్టర్ హెచ్చరించారు.

జిల్లాలో ఎవరైనా గిరిజనేతరు లకి విభజన పేరుతో పట్టా మార్పు లేదా భూమి అమ్మకానికి అధికారులు సహాయం చేస్తే వారిని సస్పెండ్ చేయడంతో పాటు వారి మీద క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని అధికారులను కలెక్టర్ హెచ్చరించారు.

## హలో మాల చలో హైదరాబాద్ వాల్ పోస్టర్ విడుదల...

- ఇంటికి ఒక మనిషి, ఊరికి ఒక వాహనం లో లక్షలాదిగా తరలిరండి...
- తెలంగాణలో మాలల దమ్మేంటో చూపిస్తాం...
- మాల జన సమితి అధ్యక్షుడు చెట్టి సురేష్...




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 29,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం కాల్వ బజార్ లో మాల జన సమితి పినపాక నియోజకవర్గ అధ్యక్షుడు చెట్టి సురేష్ ఆధ్వర్యంలో డిసెంబర్ ఒకటవ తారీఖు హైదరాబాద్ పేరేడు గ్రౌండ్స్ లో జరిగే మాలల సింహగర్జన భారీ బహిరంగ సభ వాల్ పోస్టర్ ను ఈరోజు విడుదల చేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ మతోన్మాద బిజెపి పార్టీ అధికారాన్ని అడ్డుపెట్టుకొని సుప్రీంకోర్టు తీర్పులను కూడా తమ చెప్పు చేతల్లో పెట్టుకుని ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ పెట్టిన ఈ మాలల సింహ గర్జన బహిరంగ సభను తెలంగాణ రాష్ట్రంలో మాలలందరూ లక్షలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అంతేకాక తెలంగాణ రాష్ట్రంలో మాలలు 30 లక్షల మంది ఉన్నారని దళితులు మధ్య చిచ్చు పెట్టే విధంగా ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చూస్తే మాత్రం దానికి తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని తెలియజేశారు. భారతదేశంలో గానీ ఈ తెలంగాణ రాష్ట్రంలో గాని మాలలతో పెట్టుకున్న ఏ రాజకీయ పార్టీకి కానీ రాజకీయ నాయకుడికి కానీ భవిష్యత్తు లేకుండా పోయారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. డిసెంబర్ ఒకటవ తారీకు హైదరాబాదులో జరిగే సింహ గర్జన ద్వారా మాలలు సింహం లాగా గర్జించే సమయం ఆసన్నమైందని మాలల జోలికొస్తే ఎవరైనా మట్టి కొట్టుకొని పోవాల్సిందే అని ఇప్పటికైనా దళితుల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నాలు మానుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకి తెలియజేశారు. మాలల సింహ గర్జన బహిరంగ సభకు మహిళలు, విద్యార్థినీ విద్యార్థులు కవులు కళాకారులు, గాయకులు మాల మేధావులు ఉద్యమ నాయకులు లక్షలాదిగా తరలివచ్చి ఆ బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రావుల వెంకటేశ్వర్లు, బత్తుల కిరణ్ జూపల్లి సుశీల కాలవ వనజాక్షి , చెట్టి కుమారి తదితరులు పాల్గొన్నారు

## రాజ్యాంగ రక్షణ కొరకు బీఎస్పీ తో కలసి రండి.

- జన కల్యాణ్ దివాస్ విరాళాల సేకరణకు సహకరించండి.
- బీఎస్పీ జిల్లా ఇన్చార్జి తడికల శివ కుమార్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),నవంబర్ 29,** భద్రాచలం పట్టణ కేంద్రంలో బీఎస్పీ పార్టీ భద్రాచలం నియోజకవర్గ అధ్యక్షులు కొండా చరణ్ ఆధ్వర్యంలో జన కళ్యాణ్ దివాస్ విరాళాల సేకరణ కార్యక్రమం నిర్వహించరు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ జిల్లా ఇంచార్జ్ తడికల శివకుమార్ మాట్లాడుతూ వేలాది సంవత్సరాలుగా బహుజన సమాజం కనీస మానవ హక్కులు నోచుకోకుండా జంతువుల కంటే హీనంగా బ్రతుకులు వెళ్లదీస్తున్న కాలంలో మహాత్మ జ్యోతి బాపూలే నుండి మొదలుకొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వరకు మహనీయులు చేసిన పోరాటాల ఫలితంగా భారత రాజ్యాంగాన్ని సాధించు కోగలరు బి సి, ఎస్ సి , ఎస్ టి, లు మరియు మత మైనారిటీలు భారత రాజ్యాంగం వల్ల మాత్రమే లబ్ధి పొందుతున్నారు. నేడు అది ప్రమాదంలో పడింది మనం వెంటనే మేల్కొని రాజ్యాంగాన్ని పరి రక్షించుకోనట్లయితే ఆ రాజ్యాంగం ద్వారా సాధించుకున్న ప్రజా స్వామ్య హక్కుల్ని కోల్పోతాము మన సమాజం తిరిగి కట్టు బానిసత్వం లోకి దిగజారిపోతుంది మన రాజ్యాంగాన్ని పరిరక్షించి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి మరియు సామాజిక ప్రజాస్వామ్యాన్ని సాధించడానికి బహుజన్ సమాజ్ పార్టీ ఒక్కటే ఒంటరి పోరాటం చేస్తుంది నేడు బహుజను లందరూ బిఎస్పీకి సహకరిస్తూ ఈ మహోద్యమం లో భాగస్వాములు కావాలని అన్నారు బిఎస్పి జాతీయ అధ్యక్షురాలు బహన్ కుమారి మాయావతి ( మాజీ ముఖ్యమంత్రి ఉత్తరప్రదేశ్) ఇచ్చిన సర్వ జనహితాయ సర్వజన సుఖాయ అనే నినాదంతో ముందుకు సాగుతున్న బహుజన్ సమాజ్ పార్టీ చేస్తున్న ఉద్యమంలో మనమందరం భాగస్వాములు కావాలని కోరుకుంటున్నామని అన్నారు అందులో భాగంగా దేశవ్యాప్తంగా మాన్య శ్రీ కాన్సిరాం గారిచే ప్రారంభించబడిన జన కల్యాణ్ దివాస్ ఆర్థిక సహాయ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం కావున ఈ బృహత్తర కార్యక్రమంలో భద్రాచల నియోజకవర్గ ప్రజలు భాగస్వాములై ఆర్థిక సహాయాన్ని అందించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కొప్పుల నారాయణ, సందీప్ తదితరులు పాల్గొన్నారు



## జర్నలిస్ట్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన టీజేయు జిల్లా అధ్యక్షులు షానూర్ బాబా



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**జర్నలిస్ట్ నరేందర్ కి 5000 రూ.ఆర్థిక సహాయం అందజేసిన టి జేయు జిల్లా అధ్యక్షులు మొహమ్మద్.షానూర్ గోపరాజుపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా కోశాధికారి నీలం నరేందర్ తల్లి గారు ఇటీవల అనారోగ్యంతో స్వర్గస్తులైనారు.

విషయం తెలుసుకొని గురువారం రోజున తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్.షానూర్ బాబా మరియు జిల్లా కమిటీ సభ్యులు కలిసి వారి ఇంటికి వెళ్లి పరమార్శించి, మనోధైర్యాన్ని కల్పిస్తూ రూ. 5000/- ఆర్థిక సహాయం వారికి అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

జర్నలిస్టులకు తెలంగాణ జర్నలిస్టు యూనియన్ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలిపారు.

భవిష్యత్తులో వారి కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు.

ఈ కార్యక్రమానికి సహకరించిన టి జె యు సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా కార్యదర్శి గుర్రాల నాగరాజు, జిల్లా మహిళా విభాగం కార్యదర్శి కంది చంద్ర కళ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లేష్, రవ్వ శివ,జిల్లా కార్యవర్గ సభ్యులు మండల ఉపాధ్యక్షులు షేక్ అజీజ్ , విజయ్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన

కాంగ్రెస్ మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు చౌదరి శ్రీనివాస్



**నవంబర్ 29 (సి కె న్యూస్)** చేగుంట : చేగుంట మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలో దుబ్బాక కాంగ్రెస్ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు ఇటీవల మరణించిన వ్యక్తి కొమ్ము శ్రీనివాస్ కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందజేసిన చౌదరి శ్రీనివాస్ ఇట్టి ఈ కార్యక్రమంలో. ఎగ్గడి శేఖర్. మంగలి వెంకట్. ఎగ్గడి యాదగిరి .కొమ్ము మల్లయ్య. మైసన్న గారి నరసయ్య. ఎగ్గడి స్వామి.కొమ్ము నరసయ్య.ఎర్ర స్వామి.కొమ్ము ప్రభాకర్. ఎర్ర దుర్గయ్య.కొమ్ము ఎల్లం. కొమ్ము నందు.బాయికాడి రమేష్. కొమ్ము ఎల్లం కొమ్ము బాబు తదితరులు పాల్గొన్నారు

# ఎం. పీ వద్దిరాజు నాయకత్వాన కొత్తగూడెంలో దీక్షా దివస్ గ్రాండ్ సక్సెస్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 29,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో దీక్షా దివస్ సందర్భంగా నిర్వహించిన సభ గ్రాండ్ సక్సెస్ అయ్యింది తెలంగాణ రాష్ట్ర సాధనకు మహానేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు 2009 నవంబర్ 29వ తేదీన ఆమరణ దీక్షకు దిగిన సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ ప్రతి ఏటా ఇదే రోజున దీక్షా దివస్ ను పాటిస్తున్న విషయం తెలిసిందే. కొత్తగూడెం దీక్షా దివస్ సందర్భంగా జరిపే సభను విజయవంతం చేసేందుకు గాను రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవి చంద్రను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఇంఛార్జి గా నియమించడం తెలిసిందే.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఎంపీ రవిచంద్ర పార్టీ శ్రేణులను కార్యోన్ముఖులను చేసి విజయవంతం చేశారు. ఎంపీ రవిచంద్ర నాయకత్వాన పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ఆధ్వర్యాన, మాజీ ఎమ్మెల్యేలు వనమా వెంకటేశ్వరరావు, మెచ్చా నాగేశ్వరరావు, హరిప్రియ హరిసింగ్ నాయక్, మునిసిపల్ ఛైర్ పర్సన్ కాపు సీతామహాలక్ష్మీ, ఉద్యమంలో ముఖ్య భూమిక పోషించిన దిండిగాల రాజేందర్, రామకృష్ణ తదితర ప్రముఖుల సహకారంతో దీక్షా దివస్ సభ గ్రాండ్ సక్సెస్ అయ్యింది.సభకు సుమారు 5 వేల మంది హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర పార్టీ శ్రేణులను ఉద్దేశించి ఉత్తేజిత ప్రసంగం చేశారు. సభలో ఉద్యమకారులు తమ అనుభవాలను వివరించారు, వారిని పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా అంతా కలిసి ఆత్మీయ విందు ఆరగించారు. దీక్షాదివస్ సందర్భంగా కొత్తగూడెం పట్టణం గులాబీ రంగు అలుముకుంది, ఫ్లెక్సీలు, జెండాలు, తోరణాలతో అలంకరించారు, సభ ప్రారంభానికి ముందు ఎంపీ రవిచంద్ర మాజీ ఎమ్మెల్యేలు వనమా, రేగా, మెచ్చా, హరిప్రియ తదితర ప్రముఖులు తెలంగాణ తల్లి విగ్రహానికి, అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేశారు, జిల్లా ప్రభుత్వాసుపత్రి లో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. పట్టణంలోని ప్రగతి మైదానం నుంచి సభా ప్రాంగణం తెలంగాణ భవన్ వరకు ద్విచక్ర వాహనాలు, కార్లతో భారీ ర్యాలీ చేశారు.

### బీఆర్ఎస్ పోరాటం, రైతుల తిరుగుబాటుతో

## దిగొచ్చిన రేవంత్ ప్రభుత్వం

- లగచర్ల భూములపై సర్కారు వెనుకడుగు
- అనాలోచిత నిర్ణయాలతో... సర్కార్ కు భంగపాటు తప్పదు
- ఇది బీఆర్ఎస్, బాధిత రైతుల విజయం
- మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



**సి కే న్యూస్ షాద్ నగర్ :నవంబర్ 29**

అనాలోచిత నిర్ణయాలతో రేవంత్ ప్రభుత్వం ప్రజల చేతుల్లో అబాసపాలైందని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అభిప్రాయపడ్డారు. ఫార్మాసిటీ పేరుతో పేద ప్రజల భూములను దోచుకునేందుకు ప్రయత్నించిన రేవంత్ సర్కారుకు బీఆర్ఎస్ పార్టీ, బాధిత రైతులు ఎదురు తిరగడంతో ఎట్టకేలకు ప్రభుత్వం దిగొచ్చిందని అన్నారు. లగచర్ల భూములను తీసుకోవడంలేదని ప్రభుత్వం ప్రకటించడం రైతుల విజయమని, పేద ప్రజల తిరుగుబాటుకు నిదర్శనమని అభిప్రాయపడ్డారు. ఇప్పటికైనా రేవంత్ సర్కార్ ప్రజా సంక్షేమంపై దృష్టి పెట్టి, ప్రజల మన్ననలను పొందాలని సూచించారు. లగచర్ల ఘటనలో అమాయక రైతులపై, రైతులకు మద్దతు తెలిపిన నాయకులపై నమోదైన అక్రమ కేసులను ఎత్తివేయాలని, జైల్లో ఉన్న నాయకులను, రైతులను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజల పక్షాన పోరాటం చేసేందుకు, ప్రజల సమస్యలపై స్పందించేందుకు ప్రతిపక్ష పార్టీగా బీఆర్ఎస్ నాయకులు అండగా ఉంటారనే విషయం మరో మారు రుజువైందని, రానున్న రోజుల్లో ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను తిప్పి కొట్టేందుకు బీఆర్ఎస్ శ్రేణులు సిద్ధంగా ఉన్నారని విషయం ప్రభుత్వం గ్రహించాలని సూచించారు.

# విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం ఆడుతోందని ధ్వజం..



- "ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించిన ఏ ఎన్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి.."
- "అధ్యాపకులు లేకుండా విద్యా బోధన ఎలా చేస్తారని మండిపాటు.."
- "ప్రజా ప్రతినిధుల పిల్లలను ఇలాంటి కాలేజీ లో చదివిస్తారా..?"
- "విద్యా సంస్థల ప్రాంగణంలో చరవాణితో కాలక్షేపం చేస్తున్న ఉపాధ్యాయులకు బుద్ధి చెప్పేది ఎవరు.?"
- "జిల్లావ్యాప్తంగా కాలక్షేప విధులను నిర్వర్తిస్తున్న విద్య బోధకులు.!"

**"ములుగు జిల్లా సి కె న్యూస్ ప్రతినిధి భార్గవ్"** ఒక విద్యార్థికి ఇంటర్మీడియట్ దశ అత్యంత కీలకమైందని ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి పేర్కొన్నారు. విద్య వివేకాన్ని, విమర్శనా శక్తిని, విచక్షణా జ్ఞానాన్ని అందించాలని ప్రముఖ రాజనీతి తత్వ వేత్త సోక్రాటిసు చెప్పిన మాటను ఈ సందర్భంగా ఆయన పాలక ప్రభుత్వానికి గుర్తు చేశారు. శుక్రవారం ఆయన వెంకటాపురం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు అయిన ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించారు. విద్యార్థులతో ఆయన కొద్ది చేపు ముచ్చటించారు. విద్యార్థుల సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. మాకు పాఠాలు బోధించే అధ్యాపకులు ఎవరూ లేరని విద్యార్థులు తన ముందు వాపోయినట్లు తెలిపారు. ఎంపీసీ, బై పీసీ విద్యార్థులకు లెక్చరర్స్ లేక పోవడం తో తామంతా ఫెయిల్ అవుతామని ఆందోళన చెందినట్లు తెలిపారు . కాలేజీ భవనం లేదని, రెండు రూముల్లో నాలుగు గ్రూపుల విద్యార్థులం కలిసి కూర్చుంటున్నట్లు తెలిపారని అన్నారు. అనంతరం నర్సింహా మూర్తి మాట్లాడుతూ తొంబై మంది చదువుతున్న ఈ జూనియర్ కళాశాలలో బోధించే అధ్యాపకులను పెట్టకపోవడం షోచనీయం అన్నారు.జూనియర్ కాలేజీ డెబ్బై ఏళ్ల ఈ ప్రాంత ప్రజల కల అన్నారు. తొంబై మంది నిరుపేద విద్యార్థులు చదువుతున్న ఈ కళాశాలలో అధ్యాపకులను ఎందుకు పెట్టలేదని ప్రభుత్వం పైన మండిపడ్డారు. తొంబై మంది విద్యార్థుల జీవితాలను నాశనం చేసిన పాపం ప్రజా ప్రభుత్వానిదే అన్నారు. వారానికొకసారి వేరే కళాశాలలో బోదిస్తున్న గెస్ట్ లెక్చరర్స్ ని పిలిపించి బోదించడం పైన అసహనం వ్యక్తం చేశారు. ఆరు నెలలుగా బోధించే వారు లేక విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారని తెలియజేసారు. విద్యను ప్రక్షాళన చేస్తామన్న పాలకుల మాట ఒట్టి బూటకం అని విమర్శించారు. అధ్యాపకులు, వసతులు లేని ఇలాంటి కాలేజీ లో పాలకులు తమ పిల్లలను చదివిస్తారా అని నిలదీశారు. కనీసం ప్రిన్సిపల్ లేకుండా కాలేజిని నడపడం సిగ్గు చేటు అన్నారు. గిరిజన ప్రాంతం లో ఇలాంటి కళాశాలను ఏర్పాటు చేసి పేద విద్యార్థుల గొంతు కోశారని పాలకుల పైన ధ్వజం ఎత్తిన్నారు. ప్రభుత్వానికి నిజంగా గిరిజన ప్రాంతం పైన చిత్త శుద్ధి ఉంటే తక్షణమే కళాశాల భవన నిర్మాణం చేపట్టేది అన్నారు.వందల కోట్ల గిరిజన సబ్ ప్లాన్ నిధులు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఇంకో రెండు నెలల్లో చివరి పరీక్షలు ఉండడం తో ఉత్తీర్ణత కోల్పోతామనే భయం లో విద్యార్థులు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే జిల్లా మంత్రి, స్థానిక ఎమ్మెల్యే స్పందించి బోధనా అధ్యాపకులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లెకంటే తమ పదవులకు రానున్న రోజుల్లో ప్రజలు ఎసరు పెడతారని హెచ్చరించారు. రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి ని ఏర్పాటు చేయక పోవడం దుర్మార్గమైన చర్య అన్నారు. ముఖ్యమంత్రి చేతిలో విద్యా శాఖను పెట్టుకుంటే రాష్ట్రం లో విద్య వినాశనానికి దారి తీస్తోందని పేర్కొన్నారు. జూనియర్ కళాశాల లో అధ్యాపకుల తో పాటు అన్ని వసతులు కల్పించే అంతవరకు ఆదివాసీ నవనిర్మాణ సేన విద్యార్థుల పక్షాన ప్రత్యక్ష పోరాటాలు చేయ నున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమం లో నాయకులు మహేష్, మడకం రవి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**సి కె న్యూస్ వలిగొండ మండలం. బాలరాజు నవంబర్ 29**

వలిగొండ మండలం మొగిలిపాక గ్రామానికి చెందిన శ్యామల నర్సింహా అనారోగ్యంతో మృతి చెందగా మృతుని కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు శ్రీ మామిడి సతి రెడ్డి పరామర్శించి మృతదేహానికి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం బాధిత కుటుంబానికి 5000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు పబ్బు ఎల్లయ్య యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మొగిలిపాక రాంబాబు యాస నిశాకర్ రెడ్డి, యాస అంజిరెడ్డి, వెలిసోజు నరేంద్ర చారీ, మహంకాళి సిద్ధయ్య, శ్యామల వెంకటేష్, చెన్నారం మహేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఉద్యమ స్మృతులను మిగిల్చిన పోటు ప్రసాదన్న.

- మూడు దశాబ్దాలుగా ప్రజలకోసం కలిసి పని చేశాం.
- పోటు ప్రసాద్ మృతి ప్రజాఉద్యమాలకు తీరని లోటు.
- సంతాపసభ లో సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 29,**ఎన్నో ప్రజా, కార్మిక, రైతు, విద్యార్థి, యువజన ఉద్యమాలకు నాయకత్వం వహించి ప్రజానాయ కుడిగా మరింత ఎదుగుతున్న తరుణంలో పోటు ప్రసాద్ మృతి చెందడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని, మూడు దశాబ్ధాల పాటు క్రియాశీలక రాజాకీయా ల్లో కలిసి పనిచేసి ఆకస్మికంగా మృతిచెందిన పోటు ప్రసాద్ ఉద్యమ స్మృతుల్ని మిగిల్చారని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. గుండెపోటుతో మృతి చెందిన ఖమ్మం జిల్లా సిపిఐ కార్యదర్శి పోటు ప్రసాద్ అంతిమ యాత్ర ప్రారంభానికి ముందు సిపిఐ ఖమ్మం జిల్లా కార్యాలయం 'గిరిప్రసాద్' భవన్లో శుక్రవారం ఏర్పాటు చేసిన సంతాపసభ



లో అయన మాట్లాడారు. పార్టీ, ప్రజాసంఘాల బలోపేతం కోసం అనునిత్యం పరితపించేవాడని, పార్టీని నమ్ముకునే ప్రజాసేవకు అంకితమైన కార్యకర్తలకు ప్రసాద్ భరోసా అని, ప్రతి కార్యకర్త నాయకుడిగా ఎదగాలని ఆకాంక్షించే గొప్ప నాయకుడు ప్రసాద్ అని కొనియాడారు. అనంతరం జరిగిన అంతిమ యాత్రలో పాడే మోసి ప్రసాదుతో ఉన్న అనుబంధాన్ని చాటారు. అయన లేని లోటు ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజా ఉద్యమాలకు తీరని లోటని, అయన ఆశయాలకు పునరంకితం కావాలని పార్టీ శ్రేణులను కోరారు.



## రాహుల్ గాంధీని, ప్రియాంక గాంధీని మర్యాద పూర్వకంగా కలిసిన ఎం.పి పోరిక బలరాం నాయక్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 29,**ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు రాహుల్ గాంధీని మరియు వాయనాడు ఎంపీగా భారీ మెజార్టీతో గెలుపొందిన ప్రియాంక గాంధీని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్.

# మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి.

- సిఐటియు ఆధ్వర్యంలో ఎంఈఓ కార్యాలయం ముందు ధర్నా...




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 29,**అప్పులు చేసి విద్యార్థులకు అన్నం వండి పెడుతూ ఆర్థిక ఇబ్బందులు పడుతున్న మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిఐటియు భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎంఈఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఎంఈఓ తోటమల్ల రమా కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు నకరికంటి నాగరాజు మాట్లాడుతూ నెలల తరబడి మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులు విడుదల చేయకపోతే విద్యార్థులకు భోజనాలు ఎలా ఉండి పెడతారని ప్రశ్నించారు. ప్రభుత్వ పెద్దలు మెనూని సక్రమంగా నిర్వహించాలని ఆదేశాలు జారీ చేస్తారే తప్ప కార్మికుల సమస్యలు పట్టవా అని అన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులకు పని భద్రతతో పాటు ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యం కల్పిస్తూ నెలకి 26 వేల చెల్లించాలని డిమాండ్ చేశారు. వెంటనే పెండింగ్లో ఉన్న బిల్లులను చెల్లించాలని లేని పక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్మికులను ఉద్దేశించి ఎంఈఓ రామ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను అధికారులు దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరగా పరిష్కారిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు అజయ్ కుమార్ మధ్యాహ్న భోజన కార్మిక నాయకులు పిలక శివ కుమారి బేబీ పాప కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు

## శ్రీ విద్యాభ్యాస పాఠశాలలో సాయి మనోజ్ఞ జన్మదిన వేడుకలు విద్యార్థులకు సహా పంక్తి భోజనాలు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 29,**సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ మణుగూరు ఏరియా ఓసి 2 కార్మికుడు దేశ బోయిన మధుసూదన్ చంద్రిక దంపతుల కుమార్తె సాయి మనోజ్ఞ జన్మదిన వేడుకలు సంతోష్ నగర్ లోని శ్రీ విద్యాభ్యాస (పూర్వ బాల వెలుగు) పాఠశాలలో శుక్రవారం మధ్యాహ్నం విద్యార్థుల బంధుమిత్రుల నడుమ కేక్ కటింగ్ కార్యక్రమం ఘనంగా జరుపుకున్నారు, ఈ సందర్భంగా విద్యార్థులందరికీ సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేశారు. చిన్నారి మనోజ్ఞ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేశ బోయిన మధుసూదన్ చంద్రిక, ఐలమ్మ, కోలా వెంకటేశ్వర్లు, సతీష్ ,సుకుమార్,శేఖర్, కిరణ్, కట్ట శ్రీధర్, భాను ప్రకాష్, శ్రీ విద్యాభ్యాస పాఠశాల నిర్వాహకులు బి జగన్మోహన్ రెడ్డి, సుహాసిని దేవి, స్వాతి, కావేరి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు కూడా వయోపరిమితి అరవై ఒక్క ఏళ్లకు పెంచాలి.

ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో ఏరియా ఎస్ ఓ టు జి ఎం డి శ్యామ్ సుందర్ కి వినతి పత్రం అందజేత.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),నవంబర్ 29,**సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు కూడా వయోపరిమితి అరవై ఒక్క ఏళ్లకు పెంచాలని కోరుతూ శుక్రవారం సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో ఏరియా ఎస్ ఓ టు జి ఎం డి శ్యామ్ సుందర్ కి వినత పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐ.ఎఫ్.టి.యు ఏరియా అధ్యక్షులు అంగోత్ మంగీలాల్ మాట్లాడుతూ సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు కూడా పర్మినెంట్ కార్మికులకు వయోపరిమితి అరవై ఒక్క ఏళ్లకు పెంచినట్లుగా పెంచకపోవడం తో ఒక సంవత్సరం సేవలను కోల్పోతున్నారన్నారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల ఆర్థిక పరిస్థితి సింగరేణి యాజమాన్యానికి తెలియంది కాదని. ఇప్పటి వరకు కుటుంబ యాజమానిగా తాము పని చేస్తేనే ఇల్లు గడిచే పరిస్థితని. అదేవిధంగా మహిళ కాంట్రాక్ట్ కార్మికుల్లో కూడా ఎక్కువమంది ఒంటరి మహిళలు తమ సంపాదన మీదనే బ్రతుకు బండి ముందుకు సాగాల్సిన పరిస్థితని. వయసు పైబడిన కూడా వారి జీవన ప్రమాణాల్లో కాంట్రాక్ట్ కార్మికుల బ్రతుకుల్లో పెద్దగా మార్పు లేదని.పిఎఫ్ కటింగ్ నిబంధనలు అడ్డంకుల నేపథ్యం వయో పరిమితి పేరుపై తాము తమ జీవనోపాధికి కారణమైన పని కోల్పోతే యాజమాన్యం పని నుండి తొలగిస్తే ఎలా బ్రతకాలి అనే ప్రశ్న అనేక మంది కాంట్రాక్ట్ కార్మికులను వేధిస్తోందన్నారు. ఆరోగ్యంగా పనిచేసుకోగలిగే పరిస్థితుల్లో ఉన్న తమను విధుల నుండి తొలగించవద్దని మానవతా దృక్పథంతో పర్మినెంట్ కార్మికులకు ఏరకంగా అయితే అరవై ఒక్క సంవత్సరం వయోపరిమితి సడలించి సాంకేతిక సమస్యను తొలగించి ఒక సంవత్సరం అదనంగా పనిచేసుకునే అవకాశం కల్పించారో వారికి కూడా అలాంటి అవకాశ కల్పించాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐ ఎఫ్ టి యు) యాజమాన్యాన్ని విజ్ఞప్తి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కే గురుమూర్తి, యు శివరామకృష్ణ, ఎం సాంబయ్య, ఎం గ్రూపు సాధు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో రైతే రాజు...

- రైతు పండుగను విజయవంతం చేద్దాం....
- మార్కెట్ చైర్మన్ ప్రమోదిని పాండేశ్వర్ రెడ్డి




**పెబ్బేరు నవంబర్29 (సి కే న్యూస్)**శనివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా పాలన విజయోత్సవ సభను
ఉమ్మడి పెబ్బేరు మండలం నుంచి పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలని,ఇట్టి బహిరంగ సభకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హాజరవుతారని రైతు పండుగ సదస్సు బహిరంగ సభకు ఉమ్మడి పెబ్బేరు మండలం నుంచి పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలని మార్కెట్ చైర్మన్ ప్రమోదిని పాండేశ్వర్ రెడ్డి,వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆర్కె శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులకు,మాజీ ప్రజాప్రతినిధులకు నాయకులకు కార్యకర్తలకు తెలిపారు.ఈ సందర్భంగా శుక్రవారం మార్కెట్ కమిటీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన సంవత్సర కాలంలోనే గ్యారెంటీ అమలుతో పాటు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని,ప్రజా పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు,10 లక్షల ఆరోగ్య భీమా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,200 యూనిట్ల ఉచిత కరెంటు,500 కి గ్యాస్ సిలిండర్,రెండు లక్షల రుణమాఫీ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు సూచించారు.స్వేచ్ఛగా అన్నివర్గాల ప్రజలు రాష్ట్రంలో ప్రభుత్వ కార్యాలయాల్లో, సెక్రటేరియట్‌లో పనులు చేసుకొనే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వీలు కల్పించిందన్నారు.ప్రజలకు వాస్తవాలు తెలియజేయాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన విజయోత్సవ సభను ఏర్పాటు చేయడం జరుగుతుందని, దీనిద్వారా ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ఎంత నిజాయితీగా, స్వేఛ్ఛా యుత వాతావరణంలో జరుపుకుంటున్నామో ప్రజలకు తెలియజేయనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్,దయాకర్ రెడ్డి,యుగంధర్ రెడ్డి,సురేందర్ గౌడ్,బూరమోని రాములు యాదవ్,గంధం రాజశేఖర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మోతె రాములు, నరసింహనాయుడు, బీరం రాజశేఖర్ రెడ్డి,ఆవుల కురుమూర్తి,యాపర్ల రామిరెడ్డి, గుమ్మడం కురుమన్న, తిప్పాయిపల్లి మహేశ్వర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ నాయకులు రాజేష్,మల్లేష్ యాదవ్,సత్యనారాయణ రెడ్డి,గోవిందు,సర్వేశ్ తదితరులు పాల్గొన్నారు

## మృతురాలి కుటుంబానికి బియ్యం అందించిన సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 29,**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కరకగూడెం మండలం తాటిగూడెం విప్పచెట్టు గుంపు గ్రామానికి చెందిన జిమ్మిడి నరసమ్మ ఇటీవల మరణించగా వారి స్వగృహాని కి వెళ్లి పరామర్శించి దశదిన కర్మలకు నిమిత్తం కుటుంబ సభ్యులకు 25 కేజీల బియ్యం అందించిన కాంగ్రెస్ పార్టీ కరకగూడెం మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్. ఈ కార్యక్రమంలో గాందర్ల రామనాథం, దుర్గం కన్నయ్య, గాంధర్ల అబ్బయ్య, గాంధర్ల సత్యం, జనగం పుల్లయ్య, జాడి లష్మినారాయణ, జాడి విరస్వామి, రామటెంకి సమ్మయ్య, జిమ్మిడి శంకరయ్య ఆర్ ఎం పి, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

## సానికొమ్ము' పుట్టినరోజున అన్నదనం ..!

- వృద్ధాశ్రమంలో బర్త్ డే వేడుకలు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 29,**ప్రముఖ పారిశ్రామిక సంస్థ ఐటీసీ పీఎస్పీడీ లో బి.ఆర్.టి.యు యూనియన్ అధ్యక్షులు సానికొమ్ము శంకర్ రెడ్డి తన పుట్టిన రోజును పురస్కరించుకొని శుక్రవారం భద్రాచలం సరోజా వృద్ధాశ్రమంలో అన్నదానం చేశారు. వృద్ధులతో కలిసి కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా శంకర్ రెడ్డి మాట్లాడుతూ...తన పుట్టినరోజు వృద్ధాశ్రమంలో జరుపుకోవడం సంతోషంగా ఉందని, భవిష్యత్తులో ఈ వృద్ధాశ్రమం కు తన వంతు సహకారం అందచేస్తానని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో షేక్ అజీమ్ వెంకటేశ్వర్లు గోపి బాలెడ్డి గోపాల్ సతీష్ పోటు నరసింహారావు రాజశేఖర్ రెడ్డి కొండారెడ్డి వేణు దుర్గేష్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

## 25.16 కిలోల ఎండు గంజాయి స్వాధీనం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ), నవంబర్ 29,**
ఖమ్మం ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం మణుగూరు రూట్ వాచ్ మరియు వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఒరిస్సా నుంచి హైదరాబాద్ కు తరలిస్తున్న ఎండు గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 25.16 కిలోల ఎండు గంజాయి స్వాధీనం చేసుకున్నారు. గంజాయి విలువ సుమారు 6,25,000/- ఉంటుందని తెలిపారు. వారి వద్ద నుంచి 01 మొబైల్ ఫోన్, 1 ద్విచక్ర వాహనం కూడా స్వాధీనం చేసుకున్నారు. తదుపరి విచారణ నిమిత్తం ఎస్‌హెచ్ఓ మనుగురులకు అప్పగించారు.
అరెస్టు చేసిన వారి వివరాలు ఇలా ఉన్నాయి. తెరపతి కళ్యాణ్ నివాసం: మిర్యాలగూడ,2) చట్టం నివాసం: ఖమ్మం.
ఈ రైట్ లో ఎస్. రమేష్ (పీ, ఇసి), ఎంఎ కరీం హెచ్ సి, కే సుధీర్ (ఇసి), టి వెంకట్ (ఇసి), పి విజయ్ (ఇసి), పీ హరీష్ (ఇసి), కె. ఉపేందర్ (ఇసి) పాల్గొన్నారు,

## గ్రామీణ వైద్యుల సంఘం మండల కమిటీ ఎన్నిక

- నూతన మండల అధ్యక్షులుగా కేఎం.భాష



**పెబ్బేరు నవంబర్29 (సి కే న్యూస్)**పెబ్బేరు ఉమ్మడి మండల గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం మండల కమిటీని ఏకగ్రీవంగా శుక్రవారం ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా కేఎం.భాష ఉపాధ్యక్షులుగా శ్రీనివాసులు,ప్రధాన కార్యదర్శి గంగాధర్,ప్రచార కార్యదర్శి ఈశ్వర్ రెడ్డి,కోశాధికారి భాస్కర్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు ఆనంద్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు స్వామి నాయుడు హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతన అద్యక్షుడు కేఎం భాష మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఆర్.ఎం.పి,సేవలు మరువలేనివని,మనిషి ప్రాణాపాస్థితిలో ఉన్నప్పుడు, మొదట ప్రధమ చికిత్స చేసి ప్రాణాన్ని కాపాడే వ్యక్తులు ఆర్ఎంపీలు అని అన్నారు.గ్రామీణ వైద్యులకు ప్రత్యేకమైన శిక్షణ తరగతులు నిర్వహించి వారికి ప్రభుత్వ పరంగా ప్రత్యేక గుర్తింపుగా సర్టిఫికెట్స్ అందజేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

## అత్యంత నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లలో తొలి ప్రాధాన్యం....




- దివ్యాంగులు, వ్యవసాయ కూలీలు, సాగుభూమి లేని వారు, పారిశుద్ధ్య కార్మికులకు పెద్దపీట
- పూర్తిస్థాయి సిబ్బందితో గృహ నిర్మాణ శాఖ బలోపేతం
- లబ్ధిదారు ఆసక్తి చూపితే అదనపు గదుల నిర్మాణానికి అనుమతి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**సికె న్యూస్ ప్రతినిధి,హైదరాబాద్:** ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో అత్యంత నిరుపేదలకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. దివ్యాంగులు, వ్యవసాయ కూలీలు, సాగుభూమిలేని వారు, పారిశుద్ధ్య కార్మికులు.. ఇలా ప్రాధాన్యక్రమం ఎంచుకోవాలని సీఎం తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లపై తన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు. తొలి దశలో సొంత స్థలాలున్న వారికే ప్రాధాన్యమిస్తున్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఈ విషయంలో గ్రామ కార్యదర్శితో పాటు మండల స్థాయి అధికారులను బాధ్యులను చేయడంతో పాటు అవసరమైన సాంకేతికతను వినియోగించుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల మొబైల్ యాప్ లో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలని.. ఏ దశలోనూ లబ్ధిదారుకు ఇబ్బంది కలగవద్దని.. అదే సమయంలో శాఖపరంగా ఎటువంటి పొరపాట్లకు తావివ్వకుండా చూడాలని సీఎం ఆదేశించారు. ఆదివాసీ ప్రాంతాలు, ఐటీడీఏల పరిధిలో ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ప్రత్యేక కోటా ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. ఇందిరమ్మ ఇళ్లకు అదనంగా గదులు నిర్మించుకునేందుకు లబ్ధిదారులు ఆసక్తి చూపితే అందుకు అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం సమర్థమంతంగా కొనసాగించేందుకు వీలుగా గృహ నిర్మాణ శాఖ బలోపేతం కావాలని, ఇందుకు అవసరమైన అధికారులు, సిబ్బందిని నియమించుకోవాలని శాఖ ఉన్నతాధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. సమీక్షలో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ చంద్రశేఖర్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి డాక్టర్ జ్యోతి బుద్ధప్రకాష్, ప్రత్యేక కార్యదర్శి వి.పి.గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య పరికరాల జాతీయ విధానం(ఎన్ ఎండీపీ) అమలుకు కేంద్రం ఏం చర్యలు తీసుకుంది..?

- దిగుమతుల తగ్గింపునకు ఏదైనా కార్యాచరణ రూపొందించబడిందా..?
- ప్రత్యేక లక్ష్యసాధనకు ఆర్థిక కేటాయింపుల వివరాలేంటి..?
- లోక్ సభలో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి

**సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం:** నేషనల్ మెడికల్ డివైజెస్ పాలసీ (%చీవీణూ%-2023) అమలు కోసం దేశంలో ఎలాంటి చర్యలు తీసుకున్నారని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి శుక్రవారం లోక్ సభలో ప్రశ్నించారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా.. సభలో ఆయన మాట్లాడుతూ.. దిగుమతులపై ఆధారపడటాన్ని 70 శాతానికి తగ్గించడానికి ఏదైనా ప్రణాళిక రూపొందించబడిందా..? అని..అడిగారు. దీనికి కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, ఎరువులు, రసాయనాల శాఖ సహాయ మంత్రి అనుప్రియా పటేల్ లిఖిత పూర్వక సమాధానమిచ్చారు. వైద్య పరికరాల జాతీయ విధాన అమలుకు చర్యలు తీసుకుంటున్నామని.. మంత్రిత్వ శాఖతోపాటు, ఫార్మాస్యూటికల్స్ విభాగంతో సమన్వయం చేసుకుంటున్నామని తెలిపారు. నిర్దిష్ట వ్యూహాల అమలుకు సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నామని అన్నారు. దిగుమతులను తగ్గించేందుకు.. దేశీయంగా వైద్య పరికరాల తయారీని కేంద్రం ప్రోత్సహిస్తో%శీ%దని తెలిపారు.
వైద్య పరికరాల దేశీయ తయారీ ప్రోత్సాహం ఇలా..
ప్రత్యేక లక్ష్యసాధనకు ఆర్థిక కేటాయింపుల గురించి.. ఎంపీ రఘురా%శీ% రెడ్డి ప్రశ్నించడంతో.. కేంద్రమంత్రి వివరాలు ఇలా తెలిపారు. ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ స్కీమ్ ఫర్ ప్రమోటింగ్ డొమెస్టిక్ మ్యానుఫ్యాక్చరింగ్ ఆఫ్ మెడికల్ డివైసెస్ (%ూూ× వీణ%) పథకం ద్వారా
దేశీయంగా తయారీని ప్రోత్సహించడం, వైద్య పరికరాల రంగంలో భారీ పెట్టుబడులను ఆకర్షించడం ప్రధాన లక్ష్యమని తెలిపారు.
ఈ మేరకు కేంద్ర మంత్రివర్గం 20.03.2020న ప్రతిపాదనను ఆమోదించిందని, 2027-28 ఆర్థిక సంవత్సరం వరకు మొత్తం వ్యయం రూ. 3,420కోట్లుగా నిర్ణయించినట్లు ప్రకటించారు.
ఆయా కంపెనీలకు ప్రోత్సాహకాలు..
ఎంపిక చేసిన కంపెనీల నుంచి పెరుగుతున్న వైద్య పరికరాల అమ్మకాలపై 5 శాతం చొప్పున ఆర్థిక ప్రోత్సాహకాన్ని అందిస్తున్నట్లువివరించారు.ఈ పథకానికి 32 మంది దరఖాస్తుదారులు ఎంపికయ్యారని, సంబంధిత అమ్మకాలు సెప్టెంబర్ 2024 వరకు రూ. 8039.63 కోట్లుగా ఉన్నట్లు పేర్కొన్నారు.
వైద్య పరికరాల పార్కుల ప్రమోషన్ కోసం పథకం వైద్య పరికరాల యూనిట్లకు ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు దక్కేలా..
2020 మార్చి 20న "మెడికల్ డివైస్ పార్కుల ప్రమోషన్" పథకం ఆమోదించబడిందని కేంద్ర సహాయ మంత్రి అనుప్రియా పటేల్.. ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి కి తన జవాబు ద్వారా వివరించారు. రూ. 400 కోట్లతో 2025 వరకు ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. ఈ పథకానికి 16 రాష్ట్రాల నుంచి ప్రతిపాదనలు రాగా.... ఇందులో ఉత్తరప్రదేశ్, తమిళనాడు, మధ్యప్రదేశ్ మరియు హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లోని వైద్య పరికరాల పార్కుల్లో ఉమ్మడి మౌలిక సదుపాయాల కల్పనకు కేంద్ర ప్రభుత్వం తుది ఆమోదం తెలిపిందని అన్నారు. తయారీ వ్యయం తగ్గించడానికి.. అలాగే పర్యావరణహితానికి కేంద్ర%శీ% చర్యలు తీసుకుంటుందని వివరించారు.



## భద్రాచలంలో ఫుట్బాల్ టోర్నమెంట్ ప్రారంభం.

- టోర్నమెంట్లో పాల్గొననున్న 12 క్రీడా జట్లు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 29,**భద్రాచలం ఫుట్బాల్ క్లబ్ నిర్వహిస్తున్న జి. మహేష్ మెమోరియల్, ఇన్విటేషన్ 7- ఏ ఫుట్బాల్ టోర్నమెంట్ పట్టణం లోని కాలేజీ గ్రౌండ్ లోని నవంబర్ 30, డిసెంబర్ 1వ తేదీలలో టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు ఫుట్బాల్ క్లబ్ నిర్వాహకులు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి పట్టణ ప్రముఖులు పలువురు విచ్చేస్తున్నట్లు తెలిపారు. ఈ టోర్నమెంటు లో మొత్తం 12 జట్లు తలపడనున్నాయి. మొదట రెండు స్థానాల్లో నిలిచిన జట్లకు ప్రథమ , ద్వితీయ బహుమతులు అందజేయునున్నట్లు వారు తెలిపారు.

## రైల్వే బోర్డు చైర్మన్ సతీష్ కుమార్ కి ఎంపీ రఘురాం రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు

- యువజన కాంగ్రెస్ పాలేరు నియోజకవర్గ ఉపాధ్యక్షులు భూక్యా సురేష్ నాయక్



**సికె న్యూస్ ప్రతినిధి పాలేరు:**పాలేరు నియోజకవర్గ నుండి రైల్వే లైన్ ను మార్చాలని ఆగస్టు నెల 30వ తారీఖున ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి ని పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భూక్య సురేష్ నాయక్ కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ విషయంపై స్పందించిన ఎంపీ రఘు రామ్ రెడ్డి గురువారం రైల్వే లైను కచ్చితంగా మార్చాల్సిందేనని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి రైల్వే బోర్డు చైర్మన్ సతీష్ కుమార్ ను కోరారు. ఢిల్లీలో గురువారం రైల్వే ప్రధాన కార్యాలయంలో ఆయనను కలిసి ఈ మేరకు విన్నవించారు. పాలేరు నియోజకవర్గంలో వందలాది మంది ఇబ్బంది పడుతున్నారన్న విచారణతో రైల్వే బోర్డు చైర్మన్ సీఈవో సతీష్ కుమార్ స్పందించారు. తీవ్రంగా నష్ట పరచ నున్న ప్రతిపాదిత రైల్వే లైన్ల పై పాలేరు నియోజకవర్గ ప్రజలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారని ఎంపీ సుధీర్గంగా సవివరంగ తెలియజేయడంతో రైల్వే బోర్డు చైర్మన్ సానుకూలంగా స్పందించారు. ఇంతకుముందు అనుకున్న లైన్ పై ఉన్న పరిశీలన చేస్తామని అన్నారు. కచ్చితంగా ఈ లైన్ కు బదులు ప్రత్యామ్నా యంగా ఎంపీ సూచిస్తున్న డోర్నకల్, వెన్నారం, మన్నెగూడం, మరిపెడ, మోతే మీదుగా కొత్త రైల్వే లైన్ నిర్మిస్తామని ఎంపీ రఘురాం రెడ్డికి అభయం ఇచ్చారు. యువజన కాంగ్రెస్ పాలేరు నియోజకవర్గ ఉపాధ్యక్షులు భూక్య సురేష్ నాయక్ విజ్ఞప్తిని మన్నించి పార్లమెంట్లో ప్రస్తావించి అలాగే రైల్వే బోర్డు చైర్మన్ సతీష్ కుమార్ ని కోరిన ఎంపీ రామ సహాయం రఘురామిరెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# ప్రత్యేక ప్రాధాన్యతతో సీనియర్ సిటిజన్స్ కు వైద్య సేవలు అందించాలి.......

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ప్రతి శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు సీనియర్ సిటిజన్స్ కొరకు ప్రత్యేక క్లీనిక్
- సీనియర్ సిటిజన్స్ వైద్య సేవల కోసం ప్రత్యేకంగా హెల్పర్ల ఏర్పాటు
- సీనియర్ సిటిజన్స్ వైద్య సేవలు విభాగాన్ని వినియోగించుకోవాలి
- జిల్లా ఆసుపత్రిలో సీనియర్ సిటిజన్ వైద్య సేవలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, నవంబర్ –29:** సీనియర్ సిటిజన్స్ కు జిల్లా ఆసుపత్రిలో ప్రత్యేక ప్రాధాన్యతతో ఒకేచోట వివిధ వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

శుక్రవారం ఖమ్మం జిల్లా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన సీనియర్ సిటిజన్ ల కొరకు ప్రత్యేక వైద్య సేవల విభాగాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించి, ఆసుపత్రిలో వివిధ విభాగాల ద్వారా రోగులకు అందుతున్న సేవలను పరిశీలించారు.

సీనియర్ సిటిజన్ వైద్య సేవల విభాగంలో అందించే సేవలు, అక్కడ ఉన్న వసతులు మొదలగు అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చినప్పటి నుంచి వైద్యం చేయించుకొని వెళ్ళే వరకు పాటించాల్సిన పద్ధతుల గురించి కలెక్టర్ చర్చించి పలు సూచనలు చేశారు.

ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చిన వివిధ రోగులతో కలెక్టర్ మాట్లాడుతూ, వైద్య సేవలు ఎలా అందుతున్నాయి, ఇంకా ఏం వసతులు కావాలి వంటి అంశాలను ఆరా తీశారు. ఆసుపత్రిలో ప్రదర్శించిన బోర్డు లోని మెడిసిన్ వివరాలను మెడిసిన్ డిస్పెన్సరీలోకి వెళ్లి బోర్డుపై ఉన్న మందులు ఉన్నాయో లేదో స్టాక్ పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఆసుపత్రికి వచ్చే వయో వృద్ధులకు సీనియర్ సిటిజన్ వైద్య సేవల విభాగం ద్వారా సంపూర్ణ సేవలు అందించాలని, ఇక్కడ వృద్దుల కోసం హెల్పర్ లను ఏర్పాటు చేయాలని అన్నారు.

ప్రతి శుక్రవారం ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు ప్రభుత్వ ఆసుపత్రిలోని సీనియర్ సిటిజన్స్ వైద్య సేవల విభాగంలో ప్రత్యేకంగా ఓపి నిర్వహించడం జరుగుతుందని, దీనిని అవసరమైన వృద్ధులు వినియోగించు కోవాలని కలెక్టర్ తెలిపారు.

సీనియర్ సిటిజన్ వైద్య సేవల కోసం వస్తే మన కుటుంబ సభ్యులు వచ్చినట్లు భావించి చికిత్స అందించాలని, సీనియర్ సిటిజన్స్ విభాగంలో స్టూలు కాకుండా కుర్చీలు ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్ష గది వద్దనే టెస్టులు చేసే విధంగా ఏర్పాట్లు చేయాలని, వృద్ధులను ఆసుపత్రిలో అటు, ఇటు తిప్పకుండా ఒకే దగ్గర సేవలు అందే విధంగా చూడాలని అన్నారు.

ప్రతి ఓపి రూమ్ వద్ద వైద్యులు ఏ సమయంలో అందుబాటులో ఉంటారో తెలుపుతూ స్పష్టంగా బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. ఆసుపత్రిలో అవసరమైన సిబ్బంది ఔట్ సోర్సింగ్ ద్వారా రిక్రూట్మెంట్ చేయాల్సి ఉన్న జాబితా వివరాలతో కూడిన ప్రతిపాదనలు అందించాలని అన్నారు. ఫార్మసీ ఇంటర్న్ షిప్ క్రింద విధులు నిర్వహించే విద్యార్థులకు కూడా బయోమెట్రిక్ అటెండెన్స్ పెట్టాలని, ఇంటర్న్ షిప్ సమయంలో విధులకు హాజరు కాకపోతే భవిష్యత్తులో విధులు ఎలా నిర్వహిస్తారని, రాని ఫార్మసీ స్టూడెంట్ ల పై వారి కళాశాల ప్రిన్సిపల్ కు సమాచారం అందించాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రికి నలుగురు డేటా ఎంట్రీ ఆపరేటర్లను కేటాయిస్తామని, అత్యధికంగా అవసరమున్న చోట వీరి సేవలను వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు.

ఆసుపత్రిలో ఎక్కడపడితే అక్కడ ఉన్న గోడ ప్రతులను తొలగించి, ఎంట్రన్స్ లోపల ఒకే దగ్గర కనపడే విధంగా అంటించాలని అన్నారు. ఆసుపత్రిలో లైటింగ్ మెరుగుపర్చేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. రాజేశ్వర రావు, ప్రభుత్వ ఆసుపత్రి సూపెరింటెండెంట్ డా. కిరణ్ కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ ఇందిర, ఫార్మసిస్ట్ గ్రేడ్ –2 డిస్పెన్సరీ సోమ్లా నాయక్, సూపర్వైజర్ పద్మావతి, డా. సతీష్, డ్యూటీ డాక్టర్ లు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు హెల్త్ చెకప్ లు ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజిమిల్ ఖాన్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:** కలెక్టర్ ఆదేశాల మేరకు వచ్చే నెల జరగబోయే ఆటో డ్రైవర్ ల హెల్త్ క్యాంపు కు సంబంధించిన స్థలం ఇంచార్జ్ ఆర్టీవో వెంకటరమణ గారి కి వివరించి సత్వరమే హెల్త్ క్యాంపు తేదీలను సెంటర్ లను ప్రకటించాలని కోరిన ఆటో డ్రైవర్ %జీూజ% నాయకులు పాల్వంచ కృష్ణ , నరాల నరేష్ మోహన్ , జిల్లా ఉపేందర్, మోహన్ రావు,%ూఖ% సలీం,బొట్ల సాగర్, వీరభద్రం , శ్రీను తదితరులు పాల్గొన్నారు

## ఈల వేసి.... గోల పెట్టి..!

- వనసమారాధనలో స్మార్ట్ కిడ్జ్ చిన్నారుల అల్లరే అల్లరి



**సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం :** ఇద్దరు పిల్లలు ఎవరైనా ఒకచోట చేరితే వారు చేసే అల్లరి అంతా ఇంతకాదు... అలాంటిది ఓ సాముహంగా పిల్లలంతా ఒకచోటకు చేరితే వారు చేసే అల్లరి మాటల్లో చెప్పలేం. కార్తీక మాసం పురస్కరించుకుని స్మార్ట్ కిడ్జ్ పాఠశాల ఆధ్వర్యంలో చెరుకూరి వారి మామిడితోటలో నిర్వహించిన వనసమారాధనలో పాఠశాల పిల్లలంతా ఓ చోటకు చేరి ఆటలు ఆడుతూ... పాటలు పాడుతూ ... ఈలలు వేస్తూ గోల గోల చేశారు. అల్లరి చేయడానికి కాదేది అనర్హం అన్న చందంగా వనమంతా కలియ తిరుగుతూ సందడి చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పాఠశాల సిబ్బంది పర్యవేక్షణలో ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన పలు రకాల ఆటల పోటీల్లో పాల్గొని బహుమతులు అందుకున్న చిన్నారుల ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. మధ్యాహ్నం సమయంలో పసందైన వంటకంబు పెట్టించి మరీ పాఠశాల యజమాన్యం పిల్లలందరినీ ఉత్సాహపరిచింది. ఈ కార్యక్రమంలో స్మార్ట్ కిడ్జ్ పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య, డైరెక్టర్ చింతనిప్పు సుకన్య తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలి.....

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ
- తేమ శాతం రాగానే ధాన్యం కొనుగోలు చేయాలి
- ఇందిరా మహిళా శక్తి యూనిట్ లు లాభ సాటిగా నడిచేలా చర్యలు
- కామేపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించిన అదనపు కలెక్టర్

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, నవంబర్ –29:** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం క్రింద నాణ్యమైన ఆహారం అందించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు.

శుక్రవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, కామేపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించారు.

కామేపల్లి మండలంలోని ముచ్చెర్ల, కొత్తలింగాల గ్రామాల్లో ఇందిరా మహిళా శక్తి క్రింద ఏర్పాటు చేసిన నూడుల్స్ తయారీ, పౌల్ట్రీ, పండ్లకు సంబంధించిన మొదలగు యూనిట్లు, సింగరేణి గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంను, జడ్పీ హెచ్ఎస్ స్కూల్ ను అదనపు కలెక్టర్ పరిశీలించారు.

ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద గ్రామాలలో ఏర్పాటు చేసిన వ్యాపార యూనిట్లు లాభసాటిగా నడిచే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. మహిళలు తయారు చేసే నూడుల్స్, పౌల్ట్రీ మొదలగు అంశాలకు మంచి మార్కెట్ ఉండే విధంగా చూడాలని అన్నారు.



సింగరేణి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణం, స్టోర్ రూమ్ లను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ పిల్లలతో కలిసి మధ్యాహ్న భోజనం స్వీకరించారు. విద్యార్థులకు అందించే ఆహారంలో నాణ్యమైన పదార్థాలు మాత్రమే వాడాలని అధికారులను ఆదేశించారు.

మధ్యాహ్న భోజనం క్రింద పిల్లలకు అందించే ఆహారం నాణ్యతతో ఉండాలని, పాఠశాలకు సరుకులు వచ్చే సమయంలో నాణ్యతను పరిశీలించి స్వీకరించాలని అదనపు కలెక్టర్ అధికారులకు తెలిపారు. పిల్లలకు అందించే ఆహారం పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎటువంటి పొరపాట్లు జరగడానికి వీలు లేదనీ స్పష్టం చేశారు.

కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం నాణ్యతను నిరంతరం పరిశీలించాలని, ధాన్యం తేమ శాతం రాగానే వెంటనే కొనుగోలు చేసి, సెంటర్ కు కేటాయించిన రైస్ మిల్లులకు త్వరితగతిన తరలించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వంద శాతం కొనుగోలు చేసిన ధాన్యం వివరాల ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని, రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కోతలు లేకుండా చూడాలని అన్నారు. ఈ పర్యటనలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి జిల్లా నూతన కళాకారుల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక....

**పెబ్బేరు నవంబర్29 (సి కే న్యూస్)** వనపర్తి జిల్లా పెబ్బేరు మండల కేంద్రంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో శుక్రవారం వనపర్తి జిల్లా కళాకారుల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శుల,పదవులను సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ప్రచార కార్యదర్శి సీతార వెంకటేశ్వర్లు తెలిపారు.నూతన అధ్యక్షులు లక్కాకుల ఉమామహేశ్వర్ ను ఎన్నుకున్నారు.తెలంగాణ నాటక సమాజ సమైక్య రాష్ట్ర కమిటీ సభ్యులు దుర్వాసా రాజు,బాగన్న గౌడ్,నారయణ,సలీమ్,కృష్ణ సారధ్యంలో వారి సూచన మేరకు జిల్లా స్థాయి నాటక సమాజ నూతన కమిటీని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు లక్కాకుల ఉమామహేశ్వర్ మాట్లాడుతూ... అతి ప్రాచీన కాలం నుండి నేటి వరకు నాటక రంగాన్ని వేదిక మీద నిలబెట్టడానికి ఎంతోమంది కళాకారులు తమ వంతుగా కృషి చేసి నాటక రంగాన్ని ఇప్పటికీ జీవకల ఉట్టి పడే విధంగా కష్టపడుతున్న ఈ తరుణంలో తాను కూడా కళమా తల్లి ముద్దుబిడ్డగా నాటక రంగాన్ని అంచలంచలుగా విభిన్న వేదికల పైన నిలబెట్టడమే కాకుండా గ్రామీణ స్థాయిలో ఉన్నటువంటి యువతను నాటక రంగం వైపు పరిగెత్తే విధంగా ప్రయత్నం చేస్తానని యువతకు చేయూత అందించి ముందుకు నడిపిస్తానని, నాటి నాటక రంగమే నేటి సినిమా రంగం అని నిరూపిస్తానని తెలిపారు.అంతకుముందు కమిటీని రాష్ట్ర కళాకారుల సమాఖ్య వేదిక ద్వారా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాటకరంగా సమాజ సభ్యులు స్థానిక కళాకారులు ఎన్నుకోబడిన కార్యదర్శి గంగన్న యాదవ్, కోశాధికారి బి వెంకటేశ్వర్లు,ప్రచార కార్యదర్శిగా పెద్దికోట్ల సీతార వెంకటేశ్వర్లు,సమన్వయకర్త సర్వారెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మౌలాజి రావు,మౌలానా,రాములు, చిట్టిబాబు,వివిధ గ్రామాల నుంచి వచ్చిన కళాకారులు పాల్గొన్నారు.



## బెల్టు షాపులపై చర్యలు తీసుకోవాలని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరిండెంట్ కు ఫిర్యాదు.

- విద్యార్థిని విద్యార్థుల పక్షాన మరియు ప్రజల పక్షాన వారి సమస్యలపై వినతి పత్రం అందజేసిన పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భూక్య సురేష్ నాయక్




**సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం జిల్లా:** రఘునాధపాలెం మండలం,ఖమ్మం రూరల్ మండలం మరియు తిరుమలయపాలెం మండలాలలో ప్రతి ఊరిలో ప్రతి బజార్ కి అయిదు నుండి పది బెల్టు షాపులు విచ్చలవిడిగా నిర్వహిస్తూ ప్రజలు పడుతున్న ఇక్కట్లపై పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భూక్య సురేష్ నాయక్ ఎక్సైజ్ సూపర్డెంట్ కు శుక్రవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఖమ్మం రూరల్,రఘునాథపాలెం,తిరుమలాయపాలెం మండలాలలో నిబంధనలకు విరుద్ధంగా గవర్నమెంట్ స్కూల్ పక్కనే బెల్టు షాపులు నిర్వహిస్తూ రఘునాదపాలెం ఉర్లో స్కూల్ పిల్లలు నడిచే దారి సాయి బాబా గుడి రోడ్ లో తొమ్మిది,పదవ తరగతి పిల్లల పై పెను ప్రభావం చూపుతుంది.చదువుకునే ఆడ పిల్లల పై మందుబాబులు తప్ప తాగి న్యూసెన్స్ చేస్తున్నారు.రాత్రి వంటి గంట వరకు బెల్టు షాపులలో మందుబాబులు చిందులు వేస్తూ,గొడవలు పడుతూ చుట్టు పక్కల వారిని నిద్ర పోనివ్వకుండా చేస్తున్నారు.అనధికారికంగా రాత్రి సమయం దాటాక కూడా సిట్టింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ఫుల్లుగా మద్యం సేవించిన మందుబాబులు

ఖమ్మం నగరం లో పలు షాపింగ్ మహళ్లలో పని చేస్తూ రాత్రిపూట మహిళలు ఆటో దిగి ఇంటికి వెళుతుండగా లైంగికంగా అల్లరి పెడుతున్నట్లు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. అలాగే ఉదయం బడికి ,కళాశాలకు వెళ్లే విద్యార్థులకు సైతం ఇటువంటి అనుభవాలే ఎదురైతున్నాయి అని అన్నారు. రహదారి పక్కనే పలు బెల్టు షాపులు ఉండటంతో పెద్ద ఎత్తున ఉర్లల్లో న్యూసెన్స్ అవుతుందన్నారు. ప్రధానంగా మందుబాబులు తప్ప తాగి వాహనాలు రోడ్డు పై శైలెన్సర్లు బాగా సౌండ్ వచ్చేవిధంగా పెడుతుండడంతో సమస్య మరింత తీవ్రతరంగా ఉందన్నారు. గత వారం క్రితమే ఎక్సైజ్ అధికారులు రైడ్ చేసి ఉన్న మందుని సీజ్ చేసి ఇంకోసారి అమ్మొదని చెప్పిన వారు యదెచ్చగా ఇరవై నాలుగు గంటలు మందు అమ్ముతూ హైస్కూల్ విద్యార్థులకు మరియు చుట్టూ పక్కల వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు.స్కూల్ కి దగ్గరలో ఉన్న పలు బెల్టు షాపులను తక్షణమే కాలి చేయించి వారి పై చట్టరీత్య తగు చర్యలు తీసుకోవాలని ప్రజల పక్షాన మరియు విద్యార్థిని విద్యార్థుల పక్షాన పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భూక్యా సురేష్ నాయక్ కోరారు. బెల్టు షాపులు వల్ల పలు కుటుంబాలు రోడ్డున పడిన దాఖలాలు చాలానే ఉన్నాయి.ఈ పరిస్థితులపై తక్షణమే చర్యలు తీసుకుని ప్రజలకు మరియు విద్యార్థినివిద్యార్థులకు ఉపశమనం కలిగించాలని విజ్ఞప్తి చేశారు.వారితో పాటు కాంగ్రెస్ నాయకులు శేష్ రెడ్డి, కోటేశ్ , నజీర్,కిరణ్,మధు,నరేష్, పవన్ తదితరులు ఉన్నారు.

## రోటరీ నిధులతో ఊరి చెరువు అభివృద్ధి



**సి కె న్యూస్ బూర్గంపహడ్ షౌకత్ అలి నవంబర్ :** బూర్గంపహడ్ మండల పరిధిలోని నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో ఉన్న ఊరి చెరువును అభివృద్ధికి 30లక్షలతో రోటరి ఇంటర్నెషనల్ క్లబ్, రోటరీ ఫౌండేషన్ నుండి నిధులను సమకూర్చు కోవటం జరిగింది. ప్రస్తుతం ఉన్న ఊరి చెరువునకు మూడు వైపులా కట్టను పెంచి సాగు విస్తీర్ణం పెంచటం ,మినీ ట్యాంక్ బండ్ తలపించేలా సుందరికరించటం ద్వారా అభివృద్ధి పరచాలని అనుకున్నామని అలాగే అభివృద్ధి పనులకు అటకం కలగకుండా ప్రభుత్వం సహకారం అందించాలని రోటరీ ఫౌండేషన్ నుండి నిధులు సిద్దంగా ఉన్నాయని బూసి రెడ్డి శంకర్ రెడ్డి అన్నారు.శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ గారిఆదేశాల మేరకు బూర్గంపహడ్ మండల తహశీల్దార్ ముజాహిద్ గారు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారు సంయుక్తంగా నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామంలోని ఊరి చెరువు ను పరిశీలించి జాయింట్ సర్వేను చేసినారు. ఈ సందర్భంగా తహశీల్దార్ ముజాహిద్ గారు మాట్లాడుతూ ఊరి చెరువు 13 ఎకరాల 30 కుంటల స్థలం పూర్తిగా ప్రభుత్వస్థలమేనని ఈ స్థలం పై ఎటువంటి అభ్యంతరం లేదని తహశీల్దార్ తెలిపారు.గ్రామ పంచాయతీ ద్వారా గ్రామ సభను నిర్వహించి తీర్మానం చేసి పనులను ప్రారంభించాలన్నారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ ముత్తయ్య ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఈఈ ఎంపి ఓ సునిల్ శర్మ పంచాయతీ కార్యదర్శి బాలయ్య గ్రామస్తులు సురెడ్డి సందారెడ్డి, కుందూరు శ్రీనివాస్ రెడ్డి మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పలు ప్రైవేట్ కార్యక్రమాలకు హాజరైన దయాకర్ రెడ్డి



**సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం :** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి శుక్రవారం పలు ప్రైవేట్ కార్యక్రమాలకు హాజరయ్యారు. రామన్నపేటలోని మామిడితోటలో జరిగిన విశ్వబ్రాహ్మణ కులస్తుల వనసమారధానలో పాల్గొన్నారు. ఖమ్మం నగరం ఖనాపురంలో నూతనంగా ఏర్పాటు చేసిన సెలూన్ ను ప్రారంభించారు. అదేవిధంగా అనారోగ్యంతో బాధపడుతూ ఖమ్మంలోని కిమ్స్ ఆసుపత్రిలో లో చికిత్స పొందుతున్న కూసుమంచి మండలం పెరిక సింగారం గ్రామానికి చెందిన బొక్క ఇంద్రసేనా రెడ్డి ని పరామర్శించారు.

# సమాజ సేవలో తమకు తామే సాటి

బూర్గంపాడు గ్రామ యువజన కాంగ్రెస్ నాయకుడు



**సి కె న్యూస్, బూర్గంపహాడ్:** సమాజ సేవా చేయ్యడంలో తమకు తామే సాటి అంటున్న బూర్గంపహాడ్ గ్రామ యువ కాంగ్రెస్ నాయకులు.అందులో భాగంగా సమాజంలో తల్లిదండ్రులు లేని పిల్లలు అంటే శోచనియం అలాంటిదే భద్రాచలంలోని అనాథశ్రయంలోని పిల్లలకు మీకు మేముఅంటు చలికాలపు చలిని తట్టుకోవడానికి పిల్లలకు స్వెట్టర్స్ లను అందించినారు..ఇంతకు మునుపు పర్సా సాయి తన పుట్టిన రోజును ఇక్కడే జరుపుకోవటం హర్షనియం అని అన్నారు. ఎమైనా శుభకార్యాలు ఉంటే ఈ విధంగా జరుపు కుంటామని ఇలా జరుపు కోవటం ఎంతో ఉత్సాహంగా ఉంటుందని అన్నారు. అదేవిధంగా చిన్న పిల్లలకు యస్.ఐ.విజయ లక్ష్మి ,ఎం .యస్. ఐ.వెంకటేశ్వర్లు గార్ల చేతులు మీదుగా నోట్స్ బుక్స్, అన్నదానం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన బూర్గంపహడ్ మండల కాంగ్రెస్ మైనారిటీ సెక్రటరీ బిహారీ బాబా బూర్గంపహడ్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ కన్నెపల్లి శివ, పర్సా సాయి కుమార్, విజయ్ ,సహాయసహకరాలు అందించిన భద్రాద్రి మొబైల్ మహేష్,హాట్ అండ్ చిల్ మాధవ్ కళ్యాణ్,రవి, లోకేష్,భరత్, షారుక్,బిహరి, రాజు,మధు తదితరులు పాల్గొనటమైనది.

# చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలి....

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, నవంబర్-29:** విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని, క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసం కల్గుతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. తెలంగాణ స్టేట్ పుట్ బాల్ సబ్ జూనియర్, సీనియర్ బాలికల పోటీలలో పాల్గొన్న మెడల్ విజేతలకు శుక్రవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ అభినందించారు. 40 ట్రాక్ సూట్స్ లను క్రీడాకారులకు అందజేశారు. క్రీడల్లో రాణించేందుకు అన్ని విధాల సహకారం అందించనున్నట్లు కలెక్టర్ అన్నారు.
ఈ సందర్భంగా పిఇటి కె. ఆదర్శ్, తదితరులు ఉన్నారు.

# బయోట్రిమ్ వద్ద పారిశుద్ధ్య పనులు మెరుగ్గా చేపట్టండి.

కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి సికె న్యూస్ ప్రతినిధి** నగరపాలక సంస్థ పరిధిలోని కరకంబాడి రోడ్డు మార్గంలో గల బయో ట్రిమ్ తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు మరింత మెరుగ్గా చేపట్టాలని ఇంజినీరింగ్, హెల్త్ అధికారులను కమిషనర్ ఎన్.మౌర్య ఆదేశించారు. ఉపాద్యాయ నగర్ రోడ్డు, బయో ట్రిమ్ తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు, మురుగు నీటి కాలువల నిర్మాణం పై ఇంజినీరింగ్, హెల్త్, ప్లానింగ్ అధికారులతో శుక్రవారం కమిషనర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ బయో ట్రిమ్, ఉపాద్యాయ నగర్ రోడ్డు మధ్య ఉన్న మురుగునీటి కాలువ సరిగా లేనందున అపరిశుభ్రత ఎక్కువగా ఉందని, వీధికుక్కలు లోనికి వస్తున్నాయని, జింకలు, దుప్పులు రోడ్లపై వస్తున్నాయని బయో ట్రిమ్ అధికారులు, ప్రజలు పిర్యాదు చేశారని అన్నారు. ఈ మేరకు తనిఖీ కూడా చేయడం జరిగిందన్నారు. మానస సరోవర్ నుండి వినాయక సాగర్ వరకు ఉన్న మురుగు నీటి కాలువను నిర్మించాలని ఇందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. అలాగే గోవింద ధామం ఎదురుగా చిన్న చిన్న దుకాణాలు ఉండడం వలన జింకలు, వాటికోసం చిరుత పులులు వస్తున్నాయని ఫిర్యాదులు వచ్చాయని అన్నారు. ఈ దుకాణాలను తొలగించేలా చర్యలు చేపట్టాలని ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. బయో ట్రిమ్, తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు మెరుగ్గా చేపట్టాలని, వీధి కుక్కలు రాకుండా చర్యలు తీసుకోవాలని హెల్త్, వెటర్నరీ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.సి.పి. మాహాపాత్ర, డి.ఈ.లు, ఏ.సి.పి.లు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల వాగ్ధానాలు అమలు చేయాలి - తమ్మినేని వీరభద్రం

- ఎరువుల ధరలు తగ్గించాలి - పోతినేని సుదర్శన్
- సిపిఎం డివిజన్, జిల్లా మహాసభలను జయప్రదం చేయండి - నున్నానాగేశ్వరరావు



**సి కె న్యూస్ ప్రతినిధి :** రాష్ట్రంలో వివిధ తరగతుల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ప్రభుత్వాన్ని కోరారు. ఖమ్మం నగరంలో రెండు రోజులపాటు సుందరయ్య భవనంలో జరిగిన సిపిఎం జిల్లా కమిటి సమావేశానికి హాజరైన తమ్మినేని మాట్లాడుతూ, పేద ప్రజలు ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకొని నివశిస్తున్నారని, అలాంటి వారి మీద పోలీసులు కేసులు బనాయించటం సిగ్గుచేటన్నారు. అదే విధంగా రాష్ట్రంలో కోటి మందికిపైగా వున్న కార్మికులు అనేక పరిశ్రమల్లో పనిచేస్తున్నారని, వీరికి 2012 సంవత్సరం నుండి కనీస వేతనాలు సవరించడం లేదని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత 2024 జనవరిలో కనీస వేతనాల సవరణ కోసం డ్రాఫ్ట్ నోటిఫికేషన్ జారీ చేశారని, ఆ ప్రకారం పెరుగుతున్న అవసరాల ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు పెంచలేదని విమర్శించారు. ఇప్పటికే 20 జిల్లాల్లో 60 కేంద్రాల్లో సుమారు లక్ష మందికిపైగా ప్రజలు ప్రభుత్వ భూముల్లో గత 3 సం.లుగా గుడిసెలు వేసుకొని జీవిస్తున్నారని, కొన్నిచోట్ల అధికారులు ఈ గుడిసెలను ధ్వంసం చేశారని, అర్హులైన పేదలందరికీ 120 గజాల ఇంటి స్థలం ఇచ్చి, ఇల్లు కట్టుకోవటానికి 5 లక్షలు ఇవ్వాలని తమ్మినేని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల వాగ్ధానాల అమలులో భాగంగా ఉపాధిహామీ పథకాన్ని పట్టణ ప్రాంతాలకు వర్తింపజేయాలని, రైతు భరోసాను తక్షణమే రైతులందరికీ అమలు చేయాలని కోరారు. గ్రామ పంచాయితీ కార్మికులకు బకాయిపడిన వేతనాలు చెల్లించాలని, ఇందుకు ప్రభుత్వమే బడ్జెట్ కేటాయించాలని కోరారు.

సిపిఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ యాసంగి సీజన్‌లో డిఎపి ధరలు విపరీతంగా పెరగటంతో అన్నదాతలపై భారాలు భారీగా పడనున్నాయని వాటిని ప్రభుత్వం వెంటనే తగ్గించి రైతులను ఆదుకోవాలని కోరారు. ప్రభుత్వ వాగ్ధానం మేరకు పత్తి, మొక్కజొన్నలకు కనీస మద్ధతు ధర వర్తింపజేయాలని, దొడ్డు బియ్యానికి 500 రూ.ల బోనస్ వర్తింపజేయాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అక్రమాలు అరికట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.
సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ, జర్నలిస్టులకు గత ప్రభుత్వం ఇంటి స్థలాలు మంజూరు చేసింది. జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఆలస్యం చేయడం వల్ల కొంతమంది సీనియర్ జర్నలిస్టులకు నష్టం జరుగుతుందని, ఇప్పుడు ప్రభుత్వం అంగీకరించిన వాటితోపాటు, అదే సీనియార్టీ వున్న ఇతర జర్నలిస్టులకు కూడా వారు ఏ సొసైటీలో వున్నప్పటికీ, ఆయా సొసైటీల ద్వారా ఇంటి స్థలాలు ఇవ్వాలని కోరారు. డిసెంబర్ నెలలో పార్టీ జిల్లా, డివిజన్ మహాసభలు జరుగుతున్నాయని, డిసెంబర్ 8న ఖమ్మం, మధిర డివిజన్లు, డిసెంబర్ 11న వైరా డివిజన్, 12న పాలేరు డివిజన్ల మహాసభలు, డిసెంబర్ 18, 19న సత్తుపల్లిలో జిల్లా మహాసభలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. వీటిని పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని కోరారు.
ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, యర్రా శ్రీకాంత్, మాచర్ల భారతి, బుగ్గవీటి సరళ, భూక్యా వీరభద్రం, కళ్యాణం వెంకటేశ్వరరావు, బండి రమేష్, చింతలచెర్వు కోటేశ్వరరావు, బొంతు రాంబాబు, వై.విక్రం లతో పాటు జిల్లా కమిటి సభ్యులు హాజరైనారు.

# త్యాగాల గని - పోరాటాల ముద్దుబిడ్డ

- పోటు ప్రసాద్ అజరామరుడు
- అసలైన కమ్యూనిస్టుకు పర్యాయ పదం
- ఎర్ర జెండాకు వన్నెతెచ్చిన చైతన్య స్ఫూర్తి
- ఇబ్బందులకు ఎదురెళ్లిన దిశాలి
- ఆశయం, ఆచరణ, మూర్తిభవించిన ఘనుడు
- పోటు ప్రసాద్ సంతాప సభలో వక్తలు
- విలపించిన అజయ్, పాకాలపాటి, సహా వక్తలు




**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం :** త్యాగాలకు చిరునామాగా, పోరాటాలకు బాసటగా ఉద్యమ పదాన చిరస్థాయిగా నిలిచిన సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ అజరామరుడని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. ఎర్ర జెండా ఉన్నంత కాలం పోరాడే వారి ప్రతి గుండెల్లోనూ పోటు ప్రసాద్ చిరస్థాయిగా నిలిచి ఉంటారని ఆయన తెలిపారు. బుధవారం మరణించిన పోటు ప్రసాద్ సంతాప సభ శుక్రవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగింది. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ అధ్యక్షతన జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ అసలైన కమ్యూనిస్టుకు పర్యాయ పదంగా పోటు ప్రసాద్ నిలిచారని కమ్యూనిస్టు ఎలా ఉండాలో, ఎలా పనిచేయాలో ప్రసాద్ అలా పనిచేశారని ఆయన తెలిపారు. కమ్యూనిస్టు ఉద్యమం నిస్సేజంలో ఉన్నప్పుడు ఒక స్ఫూర్తిని రగిల్చిన అమరుడు ప్రసాద్ అన్నారు. చాలా మంది కమ్యూనిస్టుగా జీవించాలని ఆశపడేలా, తాపత్రయపడేలా ప్రసాద్ జీవితం సాగిందని కూనంనేని తెలిపారు. ఇబ్బందులకు ఎదురెళ్లడమే ఆ కుటుంబానికి తెలుసని ఒక సంపన్న కుటుంబంలో జన్మించి పేదల కోసం అష్ట కష్టాలు పడిన ఒక త్యాగమయ కుటుంబం పోటు ప్రసాద్ దన్నారు. నాయనమ్మ ఎర్రమ్మ, తండ్రి రాఘవయ్య వారసత్వాన్ని పునికిపుచ్చుకుని పోరాట వారసుడిగా పోటు ప్రసాద్ విద్యార్థి, ట్రేడ్ యూనియన్ రంగాలలో పనిచేసి ఎన్నో సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారన్నారు. ఏ పని అప్పగించినా పట్టుదలతో, కసితో పనిచేసి విజయాన్ని సాధించేవాడని సమకాలిన రాజకీయాలలో సైద్ధాంతిక అవగాహన కలిగి సిద్ధాంతాన్ని ఆచరణలో చూపిన అతి కొద్ది మందిలో పోటు ప్రసాద్ ఒకరన్నారు. నాటి విద్యార్థి ఉద్యమం నుండి విద్యుత్ ఉద్యమం, ఇందిరా పార్కు స్వాధీన ఉద్యమం వరకు పోరాటంలో ముందు నిలిచేవారని లాఠీ దెబ్బలైనా తిన్నాడు కాని వెనుతిరగలేదని కూనంనేని తెలిపారు. 2007లో భూ పోరాటాల సందర్భంగా
ఖమ్మంజిల్లాలో ప్రసాద్ నిర్వహించిన పాత్ర చిరస్థాయిగా నిలిచి పోతుందన్నారు. ప్రసాద్ మరణం తనను తీవ్రంగా కలిచివేసిందని కాని ప్రసాద్ వేసిన పాదులు పెరిగి వికాసిస్తుండడంతో కమ్యూనిస్టు ఉద్యమం పట్ల ప్రజలకు విశ్వాసం కలిగేలా చేసినందుకు సంతోషం కలుగుతుందన్నారు. ప్రసాద్ ఆశయ సాధన కోసం పునరంకితం కావాలని కూనంనేని పిలుపునిచ్చారు.

**మమత సంస్థలకు అంకురార్పణ చేసిన పోటు: పువ్వాడ అజయ్**

దినదిన ప్రవర్ధమానమై దక్షిణ భారతదేశంలోనే అతి పెద్ద సంస్థలుగా కీర్తి గడించిన మమత సంస్థల ఏర్పాటుకు అంకురార్పణ చేసినవాడు పోటు ప్రసాద్ అని రాష్ట్ర మాజీ మంత్రి పోటు ప్రసాద్ స్నేహితుడు పువ్వాడ అజయ్కుమార్ తెలిపారు. తన సోదరుడు ఉదయ్కుమార్, పోటు ప్రసాద్లు కలిసి ప్రతిభ ప్రజ్ఞ కళాశాలలను స్థాపించారని ఆయన గుర్తు చేసుకున్నారు. ప్రసాద్ సంస్మరణ సభలో మాట్లాడుతూ మా సోదరుడు ఉదయ్కుమార్ మాకెంతో పోటు ప్రసాద్ కూడా అంతేనని తెలిపారు. 42 సంవత్సరాలుగా ఒక జట్టుగా పనిచేశామని మా నాన్న పువ్వాడ నాగేశ్వరరావు ప్రసాద్ మరణం తట్టుకోలేక తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారని అది ప్రసాద్ మా కుటుంబానికి ఉన్న అనుబంధమన్నారు. విద్యార్థి దశ నుంచి ఉద్యమంపై అవగాహన కలిగిన పోటు ప్రసాద్ కమ్యూనిస్టు పార్టీ సారధ్య బాధ్యతలు తీసుకున్నప్పుడు తామెంతో గర్వపడ్డామని సంతోషంతో ఇక కమ్యూనిస్టు ఉద్యమ బలోపేతం తథ్యమనుకుంటున్న సమయంలో ఆయన మరణం అత్యంత బాధాకరమన్నారు. ప్రసాద్ను మననం చేసుకుంటూ అజయ్కుమార్ వేదికపైనే బోరున విలపించారు. %+%పోటు ప్రసాద్ కుటుంబానికి అండగా ఉంటామని, ఉద్యమానికి తమ నిరంతర సహకారం కొనసాగుతుందని అజయ్కుమార్ తెలిపారు.

**సంపూర్ణ కమ్యూనిస్టు ప్రసాద్ : తమ్మినేని**

విద్యార్థి ఉద్యమం నుంచి నిన్న మొన్నటి వరకు కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శిగా వ్యవహరించిన పోటు ప్రసాద్ జీవితాన్ని పరిశీలిస్తే ఆయన ఒక సంపూర్ణ మానవుడని అన్నింటికి మించి సంపూర్ణ కమ్యూనిస్టు అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలిపారు. కష్ట కాలంలో కమ్యూనిస్టుకు దన్నుగా నిలిచి ఉద్యమ వ్యాప్తికి కృషి చేసిన వ్యక్తులలో పోటు ప్రసాద్ ఒకరన్నారు. పోటు ప్రసాద్ సంతాప సభలో తమ్మినేని మాట్లాడుతూ కమ్యూనిస్టులు బలహీనపడుతున్న ప్రస్తుత పరిస్థితుల్లోనే కమ్యూనిస్టుల అవసరం పెరుగుతుందన్నారు. ఒక పక్క బలహీనపడుతూ మరో పక్క అవసరం పెరుగుతున్న నేపథ్యంలో ప్రసాద్ లాంటి వ్యక్తులు మరణించడం అత్యంత బాధాకరమన్నారు. కమ్యూనిస్టుల ఎజెండా లేని దేశ భవిష్యత్తు ప్రశ్నార్ధకమే అవుతుందని ఆయన తెలిపారు. సిద్ధాంతాన్ని ఆచరణలో చూపిన గొప్ప మానవతా వాది పోటు ప్రసాద్ అని ఆయన మరణం వామపక్ష ఉద్యమానికి తీరని లోటన్నారు. ప్రసాద్ అనుబంధం మరువలేనిది పాయం, పోటు ప్రసాద్ తో తన అనుబంధం మరువలేనిదని ఉద్యమ ప్రవంతిలోకి తనను తీసుకు రావడంలో ఆయన అత్యంత క్రియాశీలకంగా వ్యవహరించారని పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. సంతాప సభలో ఆయన మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా పోటు ప్రసాద్ తన అనుబంధం కొనసాగుతుందని నిజాయితీకి నిలువుటద్దమన్నారు. కార్యశీలత, ప్రణాళిక తదితర విషయాలు ప్రతి ఒక్కరూ పోటు ప్రసాద్ నుంచి నేర్చుకోవాలని పాయం సూచించారు. ఆయన మరణం సమకాలిన రాజకీయాలకు తీరని లోటని పాయం నివాళులర్పించారు.

**నిబద్ధత గల కమ్యూనిస్టు : మువ్వా**

పోటు ప్రసాద్ అత్యంత నిబద్ధత కలిగిన కమ్యూనిస్టు అని కడ వరకు సత్యశీలతతో జీవించారని నీటి పారుదల, అభివృద్ధి కార్పోరేషన్ ఛైర్మన్ మువ్వా విజయ్ బాబు తెలిపారు. పోటు ప్రసాద్ సంతాప సభలో ఆయన మాట్లాడుతూ నిజాయితీపరుడిగా, కార్యదర్శుడిగా పోటు ప్రసాద్ పేరొందారని విజయ్బాబు తెలిపారు. ఆయన మరణం ఖమ్మంజిల్లా రాజకీయాలకు ప్రత్యేకించి పేదల పోరాటాలకు తీరని లోటన్నారు. ఈ సంతాప సభలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్. బాలమల్లేష్, కార్యదర్శి వర్గ సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ (ఎంఎల్) మాస్లైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు, సిపిఎం రాష్ట్ర నాయకులు పోతినేని సుదర్శన్, సిపిఐ సీనియర్ నాయకులు పాకాలపాటి వెంకటేశ్వరరావు, మహ్మద్ మౌలానా, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాజేంద్రప్రసాద్, టిడిపి జిల్లా కన్వీనర్ వాసిరెడ్డి రామనాథం, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య, ఎంఎల్ పార్టీ నాయకులు విజయ్ కుమార్, భద్రాద్రి కొత్తగూడెంజిల్లా కార్యదర్శి ఎస్కో సాబీర్పాషా, కాంగ్రెస్ నాయకులు తుళ్లూరి బ్రహ్మయ్య, పలు జిల్లాల కార్యదర్శులు, కమ్యూనిస్టు పార్టీ అనుబంధ ప్రజా సంఘాల నాయకులు, ప్రసాద్ తనయుడు సాత్విక్, సోదరి పోటు కళావతి,సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, ఎస్కె జానిమియా, సిద్దినేని కర్ణకుమార్, ఏఐఎస్ఎఫ్. ఏఐవైఎఫ్ బాధ్యులు రామకృష్ణ, పుట్టా లక్ష్మణ్, ఆరికె తదితరులు ప్రసంగించారు.








నలుపు రంగులో ప్రగ్యా జైస్వాల్ అద్భుతమైన పోజులు

# చిరు కెరీర్ లో ఆగిపోయిన చిత్రాలివే..



మెగాస్టార్ చిరంజీవి టాలీవుడ్ లో కథానాయకుడుగా తిరుగులేని ఇమేజ్ ని సొంతం చేసుకున్నాడు. అతని ఖాతాలో ఎన్నో మరుపురాని హిట్ సినిమాలు ఉన్నాయి. కమర్షియల్ మూవీ అనే బ్రాండ్ కూడా చిరంజీవి సినిమాల ద్వారానే పరిచయం అయ్యింది. 154 సినిమాల వరకు ఆయన కెరియర్ లో పూర్తి చేశాడు. అందులో 150కి పైగా సినిమాలలో హీరోగానే నటించాడు. కరియర్ ఆరంభంలో కొన్ని సినిమాలలో ప్రతినాయకుడి పాత్రలో చిరంజీవి కనిపించారు. అయితే ఇన్ని సినిమాలు చేసి మెగాస్టార్ ఖాతాలో కూడా ఆగిపోయిన చిత్రాలున్నాయంటే విశేషమనే చెప్పాలి. పెద్ద జాబితా లేకున్నా ఒక అరడజను సినిమాల వరకు చిరంజీవి కమిట్ అయ్యి స్టార్ట్ చేసిన తర్వాత ఆగిపోయాయి.

సింగీతం శ్రీనివాసరావు మెగాస్టార్ తో భూలోక వీరుడు అనే జానపథ సినిమా స్టార్ట్ చేశారు. ఆ రోజుల్లో భారీ బడ్జెట్ తో ఈ సినిమా తీయాలని ప్లాన్ చేసి కొద్ది రోజులు షూటింగ్ కూడా చేశారు. అయితే అవుట్ పుట్ ఆశించిన స్థాయిలో రావడం లేదని మూవీ ఆపేశారు. అలాగే ఆర్జీవీ దర్శకత్వంలో వినాలని ఉంది అంటూ ఒక సినిమా స్టార్ట్ అయ్యింది. టబు ఊర్మిళ చిరంజీవికి జోడీగా ఖరారయ్యారు. రెండు పాటల చిత్రీకరణ కూడా జరిగింది. తరువాత కథనం పెద్దగా ఆకట్టుకొకపోవడంతో చిరంజీవి ఆ సినిమా నుంచి తప్పుకున్నాడు. దీంతో సినిమా ఆగిపోయింది. చిరంజీవి హాలీవుడ్ రేంజ్ లో స్టార్ట్ చేసిన అబూ బాగ్దాద్ గజదొంగ సినిమాని చాలా గ్రాండ్ గా స్టార్ట్ చేశారు. కొన్ని కీలక సన్నివేశాలు కూడా తీశారు. ఇండియన్ భాషలలో సురేష్ కృష్ణ దర్శకత్వంలో మొదలైంది. అయితే ఈ ప్రాజెక్ట్ తరువాత ముందుకి సాగలేదు. కోదండరామిరెడ్డి మెగాస్టార్ చిరంజీవి శ్రీదేవి కాంబినేషన్ లో వజ్రాల దొంగ అనే సినిమాని స్టార్ట్ చేశారు. పూజా కార్యక్రమాలు కూడా జరిగాయి. అయితే తరువాత ఈ మూవీ షూటింగ్ కూడా స్టార్ట్ కాకుండానే ఆగిపోయింది. అలాగే ఎస్వీ కృష్ణారెడ్డి కంప్లీట్ గా కామెడీ డ్రామాని మెగాస్టార్ తో చేయాలని అనుకున్నారు. అయితే ఈ సినిమా కూడా సెట్స్ పైకి వెళ్ళలేదు. దీంతో పాటు వివిన్ ఆదిత్య దర్శకత్వంలో మెగాస్టార్ ఒక సినిమా చేయాల్సి ఉంది. కథ చర్చలు జరిగాయి. ప్రాజెక్ట్ కన్ఫర్మ్ అయ్యింది. కాని తరువాత ఎందుకనో ఈ సినిమా స్టార్ట్ కాలేదు. ఇక మెగాస్టార్ పదేళ్ళ రాజకీయానికి గుడ్ బై చెప్పేసి సినిమాలలోకి రీఎంట్రీ ఇచ్చారు. అప్పుడు పూరి జగన్నాథ్ దర్శకత్వంలో ఆటో జానీ అనే సినిమా స్టార్ట్ చేయడానికి రెడీ అయ్యాడ అయితే ఈ సినిమా కథపై అనుకున్న స్థాయిలో మెగాస్టార్ చిరంజీవిని సంతృప్తి చెందలేదు. కొన్ని మార్పులు కూడా చెప్పారు. పూరి జగన్నాథ్ వాటిని చేసి మళ్ళీ చిరంజీవికి వినిపించారు. ఇక అంతగా ఆకట్టుకోలేదు. దానికి తోడు కొత్త కథతో రిస్క్ చేయడం ఎందుకని తమిళ్ కత్తి మూవీని ఖైది 150గా రీమేక్ చేసి హిట్ కొట్టారు. అలా ఖైది కంటే ముందు స్టార్ట్ అవ్వాబీఅవ్వాలని ఆటో జానీ ప్రాజెక్ట్ పట్టాలెక్కలేదు.



మాళవికా మోహనన్ లుక్స్ మెస్మరైజింగ్

# ఈ విషయంలో త్రిషను దాటేవారే లేరు!



హీరోయిన్ల లైఫ్ స్పాన్ చాలా తక్కువ. వయసు పెరుగుతుంటే వారికి అవకాశాలు తగ్గిపోతూ ఉంటాయి. అందుకే వారు ఫామ్ లో ఉన్నప్పుడే ఎక్కువ సినిమాలు చేస్తూ ఉంటారు. కానీ హీరోయిన్ త్రిష విషయంలో మాత్రం ఇది రివర్స్ అని చెప్పాలి. ఆమెకు వయసు పెరుగుతుంటే అందం పెరిగిపోతుంది. అందుకే అవకాశాలు కూడా పెరుగుతున్నాయి. వయసు పెరుగుతున్న తర్వాత కూడా అవకాశాలు చేజిక్కించుకుంటున్న హీరోయిన్స్ చాలా మందే ఉన్నారు. కానీ వారు ఎక్కువగా హీరోయిన్ సెంట్రిక్ సినిమాలు చేస్తున్నారు. కానీ త్రిష మాత్రం హీరోయిన్ ఓరియంటెడ్ సినిమాలు చేస్తూనే హీరోల సరసన అవకాశాలు చేజిక్కించుకుంటుంది. ఇటీవల పొన్నియన్ సెల్వన్ సినిమాలతో ఆకట్టుకుంది. ఆ సినిమాలో ఆ మూవీ ప్రమోషన్స్ లో ఆమె అందానికి ఫిదా అయిపోయారు. తన లుక్స్ తో మెస్మరైజ్ చేసింది. ఈ వయసులోనూ ఇంత అందంగా ఉంది ఏంటి అని అందరూ ఆశ్చర్యపోయారు. కేవలం ప్రేక్షకులు మాత్రమే కాదు దర్శక నిర్మాతలు కూడా షాకయ్యారు. అందుకే ఆమెకు ఆఫర్లు క్యూలు కడుతున్నాయి. ఇద్దరు స్టార్ హీరోల సరసన ఆమె అవకాశం చేజిక్కించుకుంది. త్రిష ప్రస్తుతం తమిళ స్టార్ హీరో విజయ్తో కలిసి లియో సినిమాలో నటిస్తోంది. ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. త్వరలోనే ఈ మూవీ విడుదలకు సిద్ధమౌతుంది. కాగా తాజాగా మరో రెండు సినిమాలకు ఆమె సైన్ చేసిందట. స్టార్ హీరోలు అజిత్ ధనుష్ తదుపరి సినిమాల్లో హీరోయిన్ గా త్రిష మెరవనుంది.

విదా ముయార్చి సినిమాలో త్రిష అజిత్ ప్రేమికురాలిగా నటిస్తోందని తెలుస్తోంది. ఈ మూవీ షూటింగ్ మొదలు కాకుండానే ఆమెకు హీరో ధనుష్ 50వ సినిమాలో కూడా చోటు దక్కించుకోవడం విశేషం. ఆమె వయసు నాలుగు పదులకు దగ్గరౌతున్న సమయంలో ఇలా హీరోల సరసన ఛాన్స్ లు దక్కించుకుంటూ త్రిష కొత్త రికార్డు క్రియేట్ చేస్తోందని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.